


www.tharanam.net

# తరణం
THARANAM

POSTAL REG-NUMBER CDP/035/2023-2025

RNI NO APTEL/2016/69526

**తరణం శుభమస్తు**

బుధవారం ఏప్రిల్ 24,2024

శ్రీ క్రోధి నామ సంవత్సరంఉత్తరాయణం - వసంత ఋతువుచైత్ర మాసం - బహళ పక్షంతిథి:పాడ్యమి తె5.33 వరకువారం:బుధవారం (సౌమ్యవాసరే )నక్షత్రం:స్వాతి రా11.47 వరకుయోగం:సిద్ధి తె4.23 వరకు కరణం:బాలువ సా4.56 వరకుతదుపరి కౌలువ తె5.33 వరకువర్జ్యం:లేదుదుర్ముహూర్తము:ఉ11.32 - 12.22 అమృతకాలం:మ2.16 - 4.00 రాహుకాలం:మ12.00 - 1.30 యమగండ/కేతుకాలం:ఉ7.30-9.00 సర్వేజనా సుఖినో భవంతు -శుభమస్తు

వి మల్లికార్జున స్వామి

సంపుటి : 08 సంచిక : 199 వైఎస్ఆర్/కడప బుధవారం 24 ఏప్రిల్ 2024 ఎడిటర్.. నీలం ఆంజనేయ రెడ్డి పేజీలు :08 వెల: రూ. 4.00

Vol : 08 Issue : 199 YSR/KADAPA Wednesday, 24 April 2024 Editor. Neelam .Anjaneya Reddy Pages:08 Rs. 4.00

## దుబాయ్ వరదలకు ముందు.. తర్వాత: శాటిలైట్ చిత్రాల్లో ఇలా

ఇంటర్నెట్‌డెస్క్: ఏప్రిల్ 23 (తరణం బ్యూరో)ఇటీవల ఎడారి దేశం యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ను వరదలు ముంచెత్తాయి. ఈ ఆకస్మిక వాతావరణ మార్పుతో దుబాయ్‌లో ఏడాదిన్నరలో నమోదయ్యే వర్షపాతం..కొద్దిగంటల్లోనే కురిసిందని అధికారులు తెలిపారు. ఈ కుండపోత వానల ప్రభావాన్ని చూపించే చిత్రాలను నాసాకు చెందిన ల్యాండ్‌శాట్ 9 తీసింది. ఆ దృశ్యాల్లో ఎప్పుడూ పొడిగా కనిపించే ఏడారిలో ముదురు నీలం రంగులో భారీ నీటి కుంటలు దర్శనమిచ్చాయి. ఇక తేమ నిండిన ప్రాంతాలు ఆకుపచ్చ రంగులో దర్శమనిచ్చాయి. వర్షం తగ్గుముఖం పట్టిన రెండురోజుల లోపే(ఏప్రిల్ 19న) యూఏఈ మీదుగా పయనించిన నాసా శాటిలైట్ వీటిని చిత్రీకరించింది. ఎడారి దేశంలో ఎందుకీ వరదలు.. క్లౌడ్ సీడింగ్ కారణమా?ఎమిరేట్ ఆఫ్ ఫుజైరా.. నీరులేని పర్వత ప్రాంతాలు, రాతి నేలలు, మైదానాల మిశ్రమంతో కూడిన ఈ ప్రదేశం రాతి ఎడారిగా పేరొందింది. సాధారణంగా గతంలో యూఏఈ ఈ స్థాయి వర్షాలను చూడలేదు. అలాంటిది గత రెండు మూడు సంవత్సరాల్లో తరచూ భారీ వర్షాలు పడుతున్నాయి. వాతావరణ మార్పుల ప్రభావంతోనే ఈ పరిస్థితులు చోటుచేసుకుంటున్నాయని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.




## గాల్లో ఢీకొన్న రెండు హెలికాప్టర్లు.. 10 మంది నేవీ సిబ్బంది మృతి



కౌలాలంపూర్: ఏప్రిల్ 23 (తరణం బ్యూరో) మలేసియా లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. నావికాదళానికి చెందిన రెండు హెలికాప్టర్లు గగనతలంలో ఢీకొనడంతో 10 మంది సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు.విన్యాసాలు చేస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. అధికారుల కథనం ప్రకారం..మలేసియాలో ఈ శుక్రవారం (ఏప్రిల్ 26) రాయల్ మలేసియన్ నేవీ దినోత్సవం జరగనుంది. ఇందుకోసం పెరక్‌లోని లుమత్ ప్రాంతంలో మంగళవారం రిహార్సల్స్ నిర్వహించారు. ఈ క్రమంలో ఉదయం శిక్షణ విన్యాసాల నిమిత్తం పడంగ్ సితియావాన్ నుంచి గాల్లోకి ఎగిరిన రెండు హెలికాప్టర్లు కొద్ది క్షణాలకే ప్రమాదవశాత్తూ ఢీకొని కుప్పకూలాయి. వీటిల్లో ఒకటి విన్యాసాలు జరుగుతున్న ప్రాంతానికి పక్కనే ఉన్న స్థానిక స్టేడియంలో కూలిపోగా.. మరొకటి స్విమ్మింగ్‌పూల్‌లో పడిపోయింది. ఈ ప్రమాదంలో రెండు హెలికాప్టర్లలో ఉన్న 10 మంది సిబ్బంది మరణించారు. వీరిలో ఇద్దరు లెఫ్టినెంట్ కమాండర్లు ఉన్నారు. హెలికాప్టర్లు కూలుతున్న దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి.ఇటీవల జపాన్‌లోనూ ఇదే తరహా ఘటన చోటుచేసుకున్న విషయం తెలిసిందే. గత శనివారం అర్ధరాత్రి వేళ ప్రత్యేక శిక్షణ నిమిత్తం వెళ్లిన రెండు నౌకాదళ హెలికాప్టర్లు ఢీకొని సముద్రంలో కుప్పకూలిపోయాయి. ఆ ప్రమాదంలో ఒకరు మృతిచెందగా.. మరో ఏడుగురు గల్లంతయ్యారు. వారి ఆచూకీ ఇప్పటికీ తెలియరాలేదు.

## బావ కన్నేశాడు.. రాహుల్‌జీ కర్చీఫ్ వేయండి:

### స్మృతి ఇరానీ కౌంటర్



దిల్లీ: ఏప్రిల్ 23 (తరణం బ్యూరో)ఒకప్పటి పార్టీ కంచుకోట అయిన ఉత్తరప్రదేశ్‌లోని అమేఠీ లోక్‌సభ స్థానానికి కాంగ్రెస్ ఇంకా అభ్యర్థిని ఖరారు చేయలేదు. ఇక్కడి నుంచి ఆ పార్టీ నాయకురాలు ప్రియాంక గాంధీ భర్త రాబర్ట్ వాద్రా పోటీ చేస్తారని జోరుగా ప్రచారం జరుగుతోంది.దీనిపై భాజపా ) ఎంపీ స్మృతి ఇరానీ తాజాగా స్పందిస్తూ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ )పై విమర్శలు చేశారు.అమేఠీ ) ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న స్మృతి.. హస్తం పార్టీపై మరోసారి విరుచుకుపడ్డారు. "ఇలా ఎప్పుడైనా జరిగిందా? పోలింగ్‌కు ఇంకా 27 రోజులే ఉంది. కానీ, ఇంకా కాంగ్రెస్ తమ అభ్యర్థిని ప్రకటించకపోవడం వారి అహంకారానికి నిదర్శనం. ఈ స్థానంపై రాహుల్ గాంధీ బావ (రాబర్ట్ వాద్రాను ఉద్దేశిస్తూ) కన్నేశారు. ఇప్పుడు ఆయన ఏం చేస్తారో? ఒకప్పుడు ప్రజలు బస్సుల్లో వెళ్లే సమయంలో సీట్ల కోసం కర్చీఫ్ వేసుకునేవారు. ఇప్పుడు రాహుల్ కూడా తన సీటును బుక్ చేసుకునేందుకు అలానే చేయాలేమో మరి" అంటూ కేంద్రమంత్రి ఎద్దేవా చేశారు.రాహుల్‌పై ఈసీకి భాజపా ఫిర్యాదు..ఐదో విడత పోలింగ్‌లో భాగంగా అమేఠీ స్థానానికి మే 20వ తేదీన ఎన్నికలు జరగనున్నాయి. సిట్టింగ్ ఎంపీగా ఉన్న స్మృతి ఇరానీ వరుసగా రెండో సారి భాజపా తరఫున పోటీ చేస్తున్నారు. 2019 కంటే ముందు వరుసగా మూడు సార్లు రాహుల్ విజయం సాధించిన విషయం తెలిసిందే. గతంలో గాంధీ కుటుంబ సభ్యులు సోనియా, రాజీవ్, సంజయ్ కూడా ఇక్కడి నుంచి గెలుపొందారు. ఒకప్పుడు కాంగ్రెస్‌కు మంచి పట్టున్న ఈ ప్రాంతంలో ఇప్పుడు హస్తం ఆదరణ కోల్పోతూ వస్తోంది. గత ఎన్నికల్లో అమేఠీలో రాహుల్ ఓటమి ఆ పార్టీని గట్టిగా దెబ్బతీసింది. ఈ నేపథ్యంలోనే తాజా ఎన్నికల్లో వారి కుటుంబసభ్యులు ఇక్కడి నుంచి పోటీ చేస్తారా? లేదా? అన్నది సందిగ్ధంగా మారింది.ఇదే సమయంలో ఇటీవల రాబర్ట్ వాద్రా చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. అమేఠీ ప్రజలు తన ప్రాతినిధ్యాన్ని కోరుకుంటున్నారని, ఇక్కడ తన అభ్యర్థిత్వంపై సరైన సమయంలో పార్టీ నిర్ణయం తీసుకుంటుందని అన్నారు. మరోవైపు రాహుల్ ఇక్కడి నుంచి పోటీపై స్పందిస్తూ.. పార్టీ చెప్పినట్లే నడుచుకుంటానని అన్నారు. ఆయన ప్రస్తుతం బరిలో ఉన్న కేరళలోని వయనాడ్ స్థానానికి ఏప్రిల్ 26న పోలింగ్ జరగనుంది. ఇక అమేఠీలో నామినేషన్ సమర్పణకు మే 3 చివరి తేదీ. దీంతో వయనాడ్ పోలింగ్ తర్వాత అమేఠీలో రాహుల్ పోటీపై ప్రకటన వచ్చే అవకాశాలున్నట్లు తెలుస్తోంది.

## మానేరు వాగుపై కూలిన నిర్మాణంలోని వంతెన



ముత్తారం: ఏప్రిల్ 23 (తరణం బ్యూరో)పెద్దపల్లి జిల్లాలో మానేరు వాగుపై నిర్మాణంలో ఉన్న వంతెన కూలిపోయింది. ముత్తారం మండలం ఓడేడు పరిధిలో సోమవారం అర్ధరాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది.ఓడేడు నుంచి జయశంకర్ భూపాలపల్లి జిల్లా గర్మిళ్లపల్లి మధ్య దూరం తగ్గించేందుకు వాగుపై ఈ వంతెన నిర్మిస్తున్నారు. 2016లో పనులు ప్రారంభమయ్యాయి. మధ్యలో కాంట్రాక్టర్లు మారడం, నిధుల లేమి తదితర కారణాలతో నిర్మాణం ఆలస్యమవుతూ వస్తోంది.అక్కడ ఏర్పాటు చేసిన తాత్కాలిక మార్గంలో స్థానికులు రాకపోకలు సాగిస్తున్నారు. అర్ధరాత్రి సమయంలో వంతెన కూలడంతో పెను ప్రమాదం తప్పింది. సోమవారం ఉదయం గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పగటివేళ రాకపోకల సమయంలో కూలి ఉంటే ప్రాణ నష్టం జరిగి ఉండేదని చెబుతున్నారు. వంతెన నిర్మాణం నాణ్యతపై విమర్శలు వస్తున్నాయి.

## పోలి స్టార్‌తో ఒప్పందం.. ఇది కుట్రే.. ఎన్నికల మోసానికి పాల్పడ్డారు

వాషింగ్టన్: ఏప్రిల్ 23 (తరణం బ్యూరో)అమెరికా మాజీ అధ్యక్షుడు, రిపబ్లికన్ తరఫున మరోసారి అధ్యక్ష ఎన్నికల బరిలో నిల్చొబోతున్న డొనాల్డ్ ట్రంప్‌నకు గడ్డు పరిస్థితులు తప్పడం లేదు.గతంలోని తన రాసలీలల బయటకు పొక్కకుండా ఉండేందుకు ఆయన ఓ మాజీ శృంగార తారకు డబ్బు ఇచ్చి అనైతిక ఒప్పందానికి పాల్పడ్డారనే ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. అయితే ఈ వ్యవహారంతో ఆయన అధ్యక్ష ఎన్నికల్లో ఏకంగా మోసానికి పాల్పడ్డారంటూ ప్రాసిక్యూషన్ బలంగా వాదిస్తోంది. 2016 ఎన్నికల ప్రచారం సమయంలో.. స్టార్మీ డేనియల్స్‌కు డబ్బులు ఇచ్చి ఆమెతో శారీరక సంబంధాన్ని బయటకు రాకుండా అనైతిక ఒప్పందం(నాన్‌డిజ్‌క్లోజర్ అగ్రిమెంట్) చేసుకున్నాడనే ఆరోపణలు ట్రంప్‌పై ఉన్నాయి. ఈ తరుణంలో.. సదరు ఒప్పందాన్ని రద్దు చేయాలంటూ రెండేళ్ల తర్వాత ఆ పోలిస్టార్ కోర్టును ఆశ్రయించింది. అటుపై ఆయన అధ్యక్ష పదవిలో ఉండడంతో హైప్రొఫైల్ కేసుగా దర్యాప్తు సంస్థలు విచారణ జరిపాయి. చివరికి.. న్యూయార్క్ గ్రాండ్ జ్యూరీ డొనాల్డ్ ట్రంప్ పై నేరారోపణలు చేసింది. తద్వారా అమెరికాలోనే తొలిసారిగా ఇలా నేరారోపణలు ఎదుర్కొన్న మాజీ అధ్యక్షుడిగా ట్రంప్ పేరు చరిత్రకెక్కింది.అయితే తొలిరోజు విచారణ సందర్భంగా.. న్యూయార్క్ కోర్టులో వాడీవేడి వాదనలే జరిగాయి. ప్రాసిక్యూటర్ మాథ్యూ కోలాంగెలో వాదనలు వినిపిస్తూ.. 2016 ఎన్నికల సమయంలో డొనాల్డ్ ట్రంప్ మోసానికి పాల్పడ్డారు. తన పరువు పోకుండా ఉండేందుకు శతవిధాల యత్నించారు. ఇందుకోసం సెలి స్కాండల్‌ను కప్పి పుచ్చేలా వ్యవహరించారు. ట్రంప్ టవర్ ఇందుకు వేదిక అయ్యింది. ఇది దీర్ఘకాలికంగా, ఉద్దేశపూర్వకంగా చేసిన కుట్ర. తన గురించి చెడుగా మాట్లాడకుండా కొందరి నోళ్లు మూయించడానికి ఆయన డబ్బు ఖర్చు చేశారు. చట్టవిరుద్ధంగా జరిగిన ఆ ఖర్చు ఎన్నికలను ప్రభావితం చేసే అంశమే. కచ్చితంగా ఇది



ఎన్నికల మోసం కిందకే వస్తుంది" అయితే ట్రంప్ తరఫు న్యాయవాది టాడ్ బ్లాంచె మాత్రం ఆ అభియోగాలను ఖండించారు. ట్రంప్ అమాయకుడని, ఎలాంటి నేరం చేయలేదని, అసలు మాన్‌హట్టన్ అటార్నీ ఆఫీస్ ఈ కేసును ఏనాడూ ప్రస్తావించలేదని వాదించారు. ఇక ఈ కేసులో ఇంకా వాదనలు కొనసాగాల్సి ఉంది. ట్రంప్ గతంలో అధ్యక్ష పదవిలో రెండుసార్లు అభిశంసన తీర్మానం ఎదుర్కొని నెగ్గారు. యూఎస్ కాపిటల్ మీద దాడి ఘటన, అధ్యక్ష భవనం వైట్‌హౌస్‌లో ఉన్నప్పుడు కీలకమైన పత్రాల మిస్సింగ్(వాటిని నాశనం చేశారనే ఆరోపణలు ఉన్నాయి).. తదితర అభియోగాలు ఎదుర్కొంటున్నారు. ఇప్పుడు సెలి స్కాండల్ కుంభకోణంలో గనుక ట్రంప్ కోర్టు విచారణ ద్వారా ఆయన జీవిత పుస్తకంలో మాయని మచ్చ ఏర్పడినట్లయ్యింది.

## నామినేషన్లకు 2 రోజులే.. ఇంకా సస్పెన్స్‌లో కాంగ్రెస్ పెండింగ్ సీట్లు



హైదరాబాద్: ఏప్రిల్ 23 (తరణం బ్యూరో)లోక్‌సభ ఎన్నికల సమయంలో తెలంగాణ కాంగ్రెస్‌లో అనిశ్చితి నెలకొంది. మరో రెండు రోజుల్లో నామినేషన్ల పర్వం ముగియనున్న నేపథ్యంలో ఖమ్మం, కరీంనగర్, సికింద్రాబాద్ అభ్యర్థుల ఎంపిక విషయంలో సస్పెన్స్ కొనసాగుతోంది.ఖమ్మం అభ్యర్థి ఎంపికపై భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే బెంగుళూరులో సమావేశమయ్యారు.మరో వైపు, కరీంనగర్ అభ్యర్థిగా వెల్చాల రాజేందర్‌రావు నామినేషన్ వేయగా, పార్టీ ఆదేశించకుండా నామినేషన్ వేయడంపై ఆశావహుడు ప్రవీణ్ అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇక సికింద్రాబాద్ అభ్యర్థి విషయంలోనూ ఎన్నో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దానం నాగేందర్ తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని కేసీ వేణుగోపాల్ ఆదేశించారని.. లేని పక్షంలో అభ్యర్థిని మార్చే యోచనలో అధిష్ఠానం ఉన్నట్లు సమాచారం. దానం నిర్ణయంపై ఉత్కంఠ నెలకొంది.

# మెరుగైన సేవలు అందించాలి

## అన్నమయ్య జిల్లా డి ఎం హెచ్ ఓ డాక్టర్ ఎన్. కొండయ్య



లక్కిరెడ్డిపల్లి ఏప్రిల్ 23 తరణం విలేఖరిప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు సత్వర మెరుగైన సేవలు అదించాలని కోనంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందికి సూచించారు సోమవారం కోనంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు ఆసుపత్రిలో మందుల పంపిణీ ల్యాబ్ పరీక్షలు విధానాలు ఆసుపత్రికి వచ్చే ఇన్ పేషెంట్ మరియు అవుట్ పేషెంట్ రోగులు తనిఖీ చేశారు ఆసుపత్రిలో సేవలు గురించి రోగులను అడిగి వివరాలు తెలుసుకున్నారు ఈ సందర్భంగా డాక్టర్ ఎన్ కొండయ్య డిఎంహెచ్వో మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు సత్వర మెరుగైన సేవలు అందించాలని రోగుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని కఠిన చర్యలు తీసుకుంటామని అని అన్నారు ప్రజలలో వేసవి ఎండలు వడదెబ్బ గురించి నివారణ చర్యలు పట్ల అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు ఆసుపత్రికి వచ్చే గర్భవతులకు కాన్పులు ఆసుపత్రిలో జరిగేలాగా చూడాలని కాన్పుల సంఖ్య పెంచాలని సూచించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ సిద్దయ్య ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# టీడీపీ లో చేరిన ఎస్సీ నాయకులు






బ్రహ్మంగారి మఠం, ఏప్రిల్ 23(తరణం విలేఖరి) : మైదుకూరు నియోజకవర్గ ఎన్డీఏ అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో మండల ఎస్సీ నాయకులు సోమిరెడ్డి పల్లె చలపతి, సోమిరెడ్డి పల్లె నారాయణ వారి అనుచర వర్గంతో టీడీపీ లో చేరారు. ఈ సందర్భంగా సుధాకర్ యాదవ్ వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.

# నేడు దామచర్ల జనార్ధన్ రావు నామినేషన్ కార్యక్రమం

## తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు వేలాదిగా పాల్గొనవలసిందిగా మనవి ....దామచర్ల



ఒంగోలు ఏప్రిల్ 24 (తరణం బ్యూరో)ఒంగోలు నగరంలోని టిడిపి పార్టీ కార్యాలయం నందు నియోజవర్గ సమన్వయ కమిటీ సమావేశం టిడిపి, బిజెపి, జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి దామచర్ల జనార్ధన్ రావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జనార్దన్ రావు మాట్లాడుతూ తేదీ 24న బుధవారం రోజు మీ అందరి ఆశీస్సులతో నామినేషన్ వేయబోతున్నాను, మీరు అందరూ వేలాదిగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.బుధవారం ఉదయం 8.30 గంటలకు వల్లూరమ్మ తల్లి దేవస్థానం నందు పూజా కార్యక్రమం ఆనంతరం ర్యాలీగా బయలుదేరి ఒంగోలు నగరంలోని మినీ స్టేడియం వద్దకు చేరుకొని, అక్కడ ఉదయం 9.00 గంటల నుండి కార్యకర్తలు మరియు నాయకులతో కలిసి నామినేషన్ వేయుచున్నానని తెలియజేశారు.డివిజన్ మరియు గ్రామాల వారిగా తెలుగుదేశం, జనసేన మరియు బీజేపీ పార్టీల నాయకుల మరియు కార్యకర్తల అందరూ మీ పరిధిలో వున్న ప్రజలకు తెలియజేసి పెద్ద ఎత్తున పాల్గొనేలా మీరందరూ బాధ్యత తీసుకొని పనిచేయాలని కోరారు..ఈ కార్యక్రమం లో జనసేన జిల్లా అధ్యక్షుడు షేక్ రియాజ్, బిజెపి జిల్లా అధ్యక్షుడు శివారెడ్డి, సమన్వయ కమిటీ సభ్యులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్చార్జి లు, మండల నాయకులు, మహిళలా నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

# లయన్స్ క్లబ్ ఆఫ్ మదనపల్లి ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంపు.

## అధ్యక్షులు డాక్టర్ అప్పిన పల్లి భాస్కరాచారి.

మదనపల్లి ఏప్రిల్ 23, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి )లయన్స్ క్లబ్ ఆఫ్ మదనపల్లి ఆధ్వర్యంలో స్థానిక లయన్స్ కంటి ఆసుపత్రి నందు మెగా హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగిందని అధ్యక్షులు డాక్టర్ అప్పిన పల్లి భాస్కరాచారి తెలిపారు. సోమవారం జరిగిన మెగా హెల్త్ క్యాంపు లో లయన్స్ క్లబ్ ఐ క్యాంపు, న్యూరాలజీ, ఆప్తమాలజీ, జనరల్ మెడిసిన్ వైద్యులు, లయన్ డాక్టర్ నివేదిత, డాక్టర్ తేజేశ్వని, డాక్టర్ రేవతి లు పాల్గొని రోగులకు సేవలను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అప్పిన పల్లి భాస్కరాచారి మాట్లాడుతూ పేదల ఆరోగ్యానికి భద్రత కల్పించడం తో పాటు వారు అనారోగ్య సమస్యలు పరిష్కరించు కోవడం కోసమే మెగా ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేసి ఉచితంగా మందులు, వైద్య సేవలు అందించడం జరిగిందన్నారు. లయన్స్ క్లబ్ కేవలం కంటి వైద్య శిబిరాలకే పరిమితం కాకుండా అన్ని రకాల వైద్య సేవలను ప్రజలకు అందించే లక్ష్యం తో పని చేస్తుందని పేర్కొన్నారు. ఈ మెగా వైద్య శిబిరం ద్వారా సుమారు వంద మంది లబ్ది పొందడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో కూడ పేదల కు వైద్య సేవలు చేరువ చేయడానికి ఇలాంటి శిబిరాలు మరిన్ని ఏర్పాటు చేస్తామని చెప్పారు.







ఈ కార్యక్రమం లో లయన్ గౌతమ్ రెడ్డి, లయన్ మహేష్, మరియు సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రైల్వే కోడూరు ప్రచారంలోజనసేనపార్టీ రాజంపేట పార్లమెంటు సమన్వయకర్త

## యల్లటూరు శ్రీనివాస రాజు

రాజంపేట/ కోడూరు ఏప్రిల్. 23 (తరణం ప్రతినిధి)ఉమ్మడి కడప జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం మైసూరివారిపల్లె లో మంగళవారం జనసేన ,బిజెపి, టిడిపి కూటమి బలపరిచిన రాజంపేట పార్లమెంటు,రైల్వే కోడూరు అసెంబ్లీ అభ్యర్థులకు మద్దతుగా ముక్కా శిరీష , మైసూరివారి పల్లె సర్పంచ్ కారుమంచి సంయుక్త , జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర, పగడాల చంద్రశేఖర్ (బ్రదర్స్ , యస్.యస్.మణి ,నాగరాజ తో కలిసి ప్రచారంలో పాల్గొన్న జనసేన పార్టీ రాజంపేట పార్లమెంటు సమన్వయకర్త యల్లటూరు శ్రీనివాస రాజు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరాబోయే ఎన్నికల్లో కమలం గుర్తుకు ఓటు వేసి రాజంపేట పార్లమెంటు అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని, గాజుగ్లాస్ గుర్తుకు ఓటు వేసి రైల్వే కోడూరు జనసేన పార్టీ అసెంబ్లీ అభ్యర్థి అరవ శ్రీధర్ ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఇప్పుడు ఉన్న ఈ రాక్షస ప్రభుత్వాన్ని సాగనంపాలని పిలుపునిచ్చారు. రాష్ట్రం అభివృద్ధి బాటలో నడవాలంటే ఎన్ డి ఏ కూటమి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఎక్కడ చూసినా జనసేన పార్టీకి విశేష స్పందన ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసి యల్లటూరు శివరామరాజు, మాజీ నాగిరెడ్డిపల్లె సర్పంచ్ సమ్మెట శివప్రసాద్, కడిమెళ్ల



శ్రీనివాస రాజు, గురివిగారి వాసు, శంకర్ రాజు, వినోద్ వర్మ, పివిఆర్ కుమార్,శెట్టం రవి, నారదాసు రామచంద్ర, పత్తి నారాయణ, గాజుల కుళాయప్ప,నాసర్ ఖాన్ ,మౌళ,తదితరులు పాల్గొన్నారు.

# కూటమి బీజేపీ పార్లమెంటరీ అభ్యర్థి సీఎం రమేష్ ర్యాలీకి తరలిరండి

## ..జిల్లా అధ్యక్షులు తాతయ్య బాబు

(అనకాపల్లి.ఏప్రియల్23, తరణం ప్రతినిధి)తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ కార్యాలయంలో తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి తరపున అనకాపల్లి పార్లమెంటు బిజెపి అభ్యర్థి సీఎం రమేష్ నామినేషన్ దాఖలు చేస్తున్న సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి నా ముఖ్య అతిథులుగా అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు సీఎం రమేష్ సోదరుడు రాజేష్ తదితరులు పాల్గొన్న సమావేశంలో తాతయ్య బాబు మాట్లాడుతూ సీఎం రమేష్ పార్లమెంట్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు దాఖలు చేస్తున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నలుగురు సభ్యులతో నామినేషన్ ఉదయం దాఖలు చేయడం జరుగుతుందని సాయంత్రం 4గంటలకు సుంకర మెట్టు జంక్షన్ నుండి భారీ ర్యాలీని నిర్వహిస్తున్నందున పార్టీ నాయకులు కార్యకర్తలు తమ తమ వాహనాలతో సుంకరమెట్ట జంక్షన్ కు చేరుకోవాలని తెలుగుదేశం జనసేన బిజెపి శ్రేణులకు తాతయ్య బాబు నాగ జగదీష్ రాజేష్ పిలుపు నిచ్చారు.ఈ సందర్భంగా నాగ జగదీష్ మాట్లాడుతూ అనకాపల్లి పట్టణంలో కార్యకర్తలకి అండగా ఉంటానని ఎవరు నిరుత్సాహ పడవలసిన అవసరం లేదని ఈ ఎన్నికల్లో ప్రతి కార్యకర్త నాయకులు కూటమి అభ్యర్థులకు గ్లాసు కమలం గుర్తు గురించి మాత్రమే ప్రచారం చేయాలని సైకిల్ సింబల్ లేదని చాలామంది కార్యకర్తలు నాయకులు ఆందోళన ఉన్నప్పటికీ చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి చేయడమే ధ్యేయంగా పెట్టుకోవాలని ఎన్నికల తర్వాత తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడంతో కార్యకర్తలకు న్యాయం జరుగుతుందని ఎవరు అధైర్య పడవలసిన అవసరం లేదని ఈ 20 రోజులు కష్టపడి మన అభ్యర్థులు కొణతాల రామకృష్ణ,సీఎం రమేష్ విజయం కోసం కష్టపడి పని



చేసి విజయం సాధించడానికి మీ సహకారం అందించాలని పార్టీ శ్రేణులను నాగ జగదీష్ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కోట్ని బాలాజీ టి ఎన్ టి యు సి రాష్ట్ర ఉపాధ్యక్షులు ధనాల విష్ణు చౌదరి పార్లమెంట్ కార్యనిర్వహణ కార్యదర్శి కుప్పిలి జగన్ పార్లమెంట్ కార్యదర్శ మల్ల గణేష్ వాణిజ్య విభాగ అధికార ప్రతినిధి కర్రి మల్లేశ్వరరావు కాండ్రేగుల సత్యనారాయణ ఆడారి మంజు కాయల ప్రసన్న కోట్ని ఉమా వేదుల సూర్యప్రభ శంకర్ల పద్మలత పెతకంశెట్టి వెంకటరావు పెంటకోట వెంకటరమణ డీవి వి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# నేడే అట్టహసంగా వైకాపా అభ్యర్థి నిస్సార్ అహమ్మద్ నిమినేషన్ దాఖలు.

## మాజీ ఎమ్మెల్యే ఎమ్మెల్సి లు డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి, నరేష్ కుమార్ రెడ్డి.

మదనపల్లి ఏప్రిల్ 23, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :నేడే అట్టహసంగా వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహమ్మద్ నామినేషన్ దాఖలు చేస్తున్నారని ఈ కార్యక్రమానికి పార్టీ శ్రేణులు సమన్వయం తో జయప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్యే ఎమ్మెల్సి డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి పిలుపు నిచ్చారు. మంగళవారం స్థానిక వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహమ్మద్, మాజీ ఎమ్మెల్సి నరేష్ కుమార్ రెడ్డి, ఏపి ఎండిసి చైర్ పర్సన్ షమీమ్ అస్లాం, మునిసిపల్ చైర్ పర్సన్ మనుజా రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా దేశాయ్ తిప్పారెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా నిస్సార్ అహమ్మద్ వైఎస్ఆర్సిపి పార్టీ కుటుంబ సభ్యులందరితో కలిసి పండుగ వాతావరణం లో నామినేషన్ వేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. కావున ఈ కార్యక్రమానికి పట్టణ పరిధిలోని 35 వార్డుల నుండి మరియు మండలాల నుండి పెద్ద ఎత్తున పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు పార్టీ శ్రేణులు తరలివచ్చి ప్రజలకు పార్టీ ఐక్యత పై సందేశం ఇవ్వాలని కోరారు. ఉదయం 9 గంటలకు స్థానిక బెంగుళూరు బస్టాండ్ నుండి పాతిక వేల మంది తో ప్రదర్శన గా వెళ్లడం జరుగుతుందని వివరించారు. మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రా రెడ్డి, ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ఆశీస్సులతో తలపెట్టిన ఈ కార్యక్రమం లో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. అలాగే పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ఈ కార్యక్రమానికి హాజరు కానున్నారని పేర్కొన్నారు. శాసనసభ ఎన్నికల్లో విజయానికి సంకేతంగా నామినేషన్ చేసే కార్యక్రమానికి అందరూ



తరలి పార్టీ జెండా ఎగుర వేయాలని పిలుపు నిచ్చారు. ఎమ్మెల్సి నరేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ లో అందరూ సమన్వయం చేసుకొని పార్టీ ఎంపీ మరియు ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించు కోవడానికి కలిసి పని చేయాల్సిన అవసరం ఉందని అందులో భాగంగానే నామినేషన్ కార్యక్రమానికి అన్ని విభాగాలు పాలు పంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో జడ్పిటిసి భాస్కర్, మార్కెట్ యార్డ్ చైర్మన్ తట్టి శ్రీనివాసులు రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ కరుణాకర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ జింక చలపతి, జెసిఎస్ ఇంచార్జి లు బావ జాన్, రామ్మోహన్ రెడ్డి, నాగరాజా, యువ నాయకులు సాయి శేఖర్ రెడ్డి నర్రి బాబాయ్ మరియు పలువురు పార్టీ కౌన్సిలర్లు సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

24.04_Thur-Tharanam 1-8.qxd 4/23/2024 8:45 PM Page 3



# ఈనెల 26 నుంచి గంగాభవాని అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవాలు

సిద్ధవటం మండలం మాధవరం 1 గ్రామపంచాయతీ బంగారుపేటలో వెలసిన శ్రీ గంగాభవాని అమ్మవారి 32 వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 26 నుంచి 28వ తేదీ వరకు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ ఫ్యామిలీ ట్రస్ట్ అధ్యక్షుడు మాడా పెద్ద సుబ్బరాయుడు రామకృష్ణలు తెలిపారు. 26 తేదీన ఉదయం 8 గంటల నుండి గణపతి పూజ, స్వస్తివాచనము- మాతృకాపూజ ఆచార్యాదిఋత్విక్ వరణము, రక్షాబంధనము- పంచగవ్య ప్రాశనము - నవగ్రహ - వాస్తు - సర్వతోభద్ర మండల ఆరాధనలు - అష్టోత్తర శత కలశాభిషేకం - అర్చన - మంగళహారతి- మంత్ర పుష్పం మధ్యాహ్నం 3 గంటలకు అమ్మవారికి అత్యంత ప్రీతికరమైన పూజ 'లక్ష కుంకుమార్చన' (పుణ్య స్త్రీ వ్రతం), అనంతరం పూజలో పాల్గొన్న పుణ్యస్త్రీలందరికి అమ్మవారి ప్రసాదంగా మంగళప్రదమైన గాజులు, పసుపు కుంకుమ అందజేయబడును.27న శనివారం ఉదయం గణపతి హోమం - రుద్రస్వాహాకారహోమం- లక్ష్మీసహస్రనామ హోమము- వాస్తు, సర్వతోభద్రమండల హోమములు - శ్రీసూక్త - సరస్వతీ అష్టోత్తర శతనామహోమం దుర్గా- సరస్వతీ సూక్త హోమములు - నవగ్రహ చండీహోమము - దేవి సూక్త హోమము - శాంతి హోమము - దిగ్బలి - కూష్మాండ బలి ప్రధానము.ఉదయం 8 గంటల నుండి 9 గంటల లోపు "మహాపూర్ణాహుతి" - కుంభాజల ప్రోక్షణం -మంగళ హారతి - మంత్రపుష్పం-



మహదాశీర్వచనము.మధ్యాహ్నం అన్నదాన మహోత్సవము.రాత్రి అమ్మవారి "గ్రామోత్సవము28న ఆదివారం ఉదయం 8 గంటలకు బోణాల తిరుణాల కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు

# కాంగ్రెస్ పార్టీ ఏమ్మెల్యే అభ్యర్థి మల్లెల పవన్ కుమార్ రెడ్డి గెలుపు కోసం ఇంటింటా ప్రచారం.

## పార్టీ సీనియర్ నాయకులు రెడ్డి సాహెబ్.

మదనపల్లి ఏప్రిల్ 23, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :కాంగ్రెస్ పార్టీ మదనపల్లి నియోజకవర్గం ఏమ్మెల్యే అభ్యర్థి మల్లెల పవన్ కుమార్ రెడ్డి గెలుపు కోసం పార్టీ సీనియర్ నాయకులు మరియు పీలేరు పార్టీ కన్వీనర్ రెడ్డి సాహెబ్ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మంగళవారం 32 వ వార్డులో ప్రచారం కొనసాగించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్ళి కరపత్రాలు పంచుతూ పార్టీ మేనిఫెస్టోను వివరిస్తూ హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ని గెలిపించాలని కోరారు. స్వర్గీయ వై ఎస్ రాజశేఖర్ రెడ్డి తనయ వైయస్ షర్మిల రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ పేదల పక్షపాతిగా రాష్ట్ర పురోభివృద్ధికి సేవలు అందిస్తుందని పేర్కొన్నారు. కావున మల్లెల పవన్ కుమార్ రెడ్డికి హస్తం గుర్తుపై ఓటు వేసి వేయించి అఖండమైన మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పేద బడుగు బలహీనవర్గాలకు సంక్షేమ పథకాలు అందించడమే కాకుండా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు పెంపొందించడం రైతులకు నాణ్యమైన ఉచిత విద్యుత్ తో పాటు అండగా ఉంటుందన్నారు. నియోజక వర్గంలో వెనుకబడిన ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు. తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లోనూ కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టం కట్టారని అదేవిధంగా రాష్ట్రంలోనూ కాంగ్రెస్ కు అనుకూల పవనాలు వీస్తున్నాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అవసరం ఆవశ్యకత ఎంతో ఉందన్నారు. మిగిలిన అన్ని పార్టీ లు బాబు, జగన్,పవన్ బిజెపి



తో కుమ్మక్కు కావడం జరిగిందన్నారు. బిజెపి తో పేదలకు ఒరిగింది ఏమి లేదని, పేద బడుగు బలహీన వర్గాల పక్షాన నిలచేది కాంగ్రెస్ మాత్రమే అన్నారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు మీనా కుమారి, మహమ్మద్ రఫీ, మహబూబ్ పీర్, మహ్మద్ అలీ, ఖాసీం, మస్తాన్, సయ్యద్, సమీర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# 24,న ఎన్డీఏ కూటమి బిజెపి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ నామినేషన్

## సాయంత్రం నాలుగు గంటలకు భారీ ర్యాలీ, బహిరంగ సభ

## కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ రాక..

(అనకాపల్లి.ఏప్రియల్ 23, తరణం ప్రతినిధి)ఎన్డీఏ కూటమి బిజెపి అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి సీఎం రమేష్ తన నామినేషన్ నిర్ణయించిన ముహూర్తం ప్రకారం బుధవారం శంకరంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వేయనున్నారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిజెపి,టిడిపి, జనసేన పార్టీ నేతలు కార్యకర్తలకు ఆయన విజ్ఞప్తి చేశారు.స్థానిక బైపాస్ రోడ్ లోని బిజెపి ఎన్నికల కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. బుధవారం సాయంత్రం నాలుగు గంటలకు భారీ ర్యాలీ, బహిరంగ సభ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ విచ్చేస్తున్నారని సీఎం రమేష్ తెలిపారు.ఈ ర్యాలీ,బహిరంగ సభను కూటమి నేతలు కార్యకర్తలు పెద్ద స్థాయిలో విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.డిబేట్ కు సిద్ధమా బూడి కి సవాల్ విసిరిన సీఎం రమేష్..స్థానిక బైపాస్ రోడ్ లోని బిజెపి ఎన్నికల కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో బిజెపి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ మాట్లాడుతూ వైసిపి అనకాపల్లి ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాల నాయుడు పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పట్టణంలో సోమవారం బూడి నామినేషన్ కార్యక్రమంలో భాగంగా తనపై కొన్ని విమర్శలు చేశారని సీఎం రమేష్ పేర్కొన్నారు. తనకు అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో ఎన్ని వీధులు ఉన్నాయి,ఎన్ని గ్రామాలు ఉన్నాయి,ఎన్ని మండలాలు ఉన్నాయి అన్నది తెలియదని ఆరోపణ చేశారన్నారు. దీనికి నేను ఒకటే సవాల్ విసురుతున్నా.. అనకాపల్లి పార్లమెంటు నియోజకవర్గం గురించి మీడియా మిత్రుల సమక్షంలో గాని, మరెక్కడైనా గాని ఓపెన్ డిబేట్ కు తాను సిద్ధమని దీనికి వైసీపీ ఎంపీ అభ్యర్థి బూడితో సహా పార్లమెంటు పరిధిలోని ఏడుగురు అసెంబ్లీ అభ్యర్థులు హాజరు కావచ్చు అన్నారు. కూటమి తరుపున తాను ఒక్కడినే డిబేట్ కి వస్తానని తెలిపారు.డిబేట్ కి నేను సిద్ధం..దమ్ముంటే మీరు డిబేట్ కి రావాలని సవాల్ విసిరారు.పార్లమెంటు పరిధిలోని ఏ అంశంపై నైనా తాను చర్చిస్తానన్నారు.మీరు చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు.అనకాపల్లి పార్లమెంట్ గురించి తనకు పూర్తిగా అవగాహన ఉందన్నారు. ఇక్కడ ఎన్ని వార్డులు

ఉన్నాయి. ఎంతమంది ఓటర్లు ఉన్నారు. ఎంతమంది సర్పంచులు ఉన్నారు.ఎన్ని మండలాలు ఉన్నాయి.కులాల వారీగా, మతాలవారీగా ఏ అంశం మీదనైనా చర్చకు తాను



సిద్ధమని సీఎం రమేష్ బూడికి సవాల్ విసిరారు.పార్లమెంట్ మెంబర్ కన్నా డిప్యూటీ సీఎం పదవి ఎంతో గొప్పది అన్నారు. అంత గొప్ప పదవిలో ఉండి ముత్యాల నాయుడు అనకాపల్లి పార్లమెంటు నియోజకవర్గానికి ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. అనకాపల్లి జిల్లాలో ఒక్కరోజైనా ఎమ్మెల్యే అభ్యర్థులతో సమీక్ష చేసిన పాపాన పోలేదన్నారు. అభివృద్ధిపై మాట్లాడిన సందర్భం లేదని ఆరోపించారు. ఉంటే నిరూపించాలన్నారు. జిల్లాలో రోడ్లు అధ్వానంగా ఉన్నా, తాగునీటి సమస్య ఉన్నా, రైతాంగ సమస్యలు గురించి గానీ,పాఠశాలలు, విద్య వైద్య రంగాల పరిస్థితి గురించి గానీ ఏనాడు పట్టించుకోలేదన్నారు.ఉప ముఖ్యమంత్రి పదవిలో ఉండి తాను ప్రాతినిధ్య వహిస్తున్న మాడుగుల నియోజకవర్గానికి కూడా ఎలాంటి అభివృద్ధి చేయలేదన్నారు.అక్కడి రోడ్లు చూస్తేనే ఆయన పనితీరు ఏంటో తెలుస్తుందని ఎద్దేవా చేశారు.సొంత నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయలేని వ్యక్తి అనకాపల్లి పార్లమెంటు నియోజకవర్గానికి ఏం అభివృద్ధి చేస్తాడని ప్రశ్నించారు.ఇది ప్రజలు గమనించాలన్నారు.కసింకోట మండలం చింతలపాలెం లో రెండు రోజుల క్రితం జరిగిన సీఎం సిద్ధం సభలో సాక్షాత్తు ముఖ్యమంత్రి ఎమ్మెల్యే అభ్యర్థికి మాట్లాడే అవకాశం ఇచ్చి ఎంపీ అభ్యర్థి అయిన బూడి కి ఎలాంటి అవకాశం ఇవ్వలేదన్నారు.దీన్నిబట్టి అతని సమర్థత ఏంటో అర్థం అవుతుందన్నారు.ఇప్పటికైనా ఎదుటివారిపై బురదజల్లే ప్రయత్నాలు మానుకోవాలని హితవు పలికారు.తనతో డిబేట్ కు మీరు సిద్ధమైతే డేట్,టైము చెప్తే డిబేట్ కు తాను సిద్ధంగా ఉంటానని మరోసారి సీఎం రమేష్ పునరుద్ఘాటించారు. పార్లమెంటు ఎన్నికలలోపే ఈ డిబేట్ జరగాలని కోరారు.ఈ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు,బిజెపి నియోజకవర్గ నాయకుడు పరుచూరి భాస్కరరావు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోట్ని బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు ను సద్వినియోగం చేసుకోండి

## రాజుపాలెం ఎ.ఎస్.ఐ సుబ్బారెడ్డి

కడప ఏప్రిల్ 23 (తరణం క్రైమ్ రిపోర్టర్) రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు ను సద్వినియోగం చేసుకోవాలని రాజుపాలెం ఎ.ఎస్.ఐ సుబ్బారెడ్డి సూచించారు. జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ ఆదేశాల మేరకు రాజుపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని అర్కట వేముల గ్రామం లో సోమవారం రాత్రి 'పోలీస్ కళా జాగృతి బృందం' ఇంచార్జ్ జి. నరసరాం, బృందం ఆధ్వర్యంలో 'కనువిప్పు' నాటకాన్ని ప్రదర్శించారు. ప్రలోభాలకు లోను కాకుండా ఓటు హక్కు నువినియోగించుకోవాలని, ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా అందరూ సహకరించాలని నాటకం, పాటల రూపంలో సందేశాన్ని ఇచ్చారు. పార్టీల పేరు చెప్పి పంతాలు, పట్టింపులకు పోరాదన్నారు. ఏదైనా సమస్య వస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో గ్రామస్తులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# కార్మికులుగా పనిచేస్తున్న కర్ణాటక ఓటర్లకు ఏప్రిల్ 26, మే 7వ తేదీలలో వేతనముతో కూడిన సెలవు....

## .జిల్లాలోని ప్రైవేట్ సంస్థలకు ఆదేశాలు జారీ చేసిన జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్.....

అన్నమయ్య ఏప్రిల్ 23( తరణం బ్యూరో)సార్వత్రిక ఎన్నికలు - 2024 నేపథ్యంలో అన్నమయ్య జిల్లాలో కార్మికులుగా పనిచేస్తున్న కర్ణాటక ఓటర్లకు ఏప్రిల్ 26 మరియు మే 7వ తారీకులలో వేతనముతో కూడిన సెలవు ఇవ్వాలని అన్నమయ్య జిల్లాలోని ప్రైవేట్ సంస్థలకు జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ ఆదేశాలు జారీ చేశారు. ప్రజా ప్రాతినిధ్య చట్టం - 1951 సెక్షన్ 135(బి) ప్రకారం కార్మికులకు ఈ సౌకర్యాన్ని కల్పిస్తున్నట్టుగా ఆయన తెలిపారు. కర్ణాటక రాష్ట్రంలో ఏప్రిల్ 26న మరియు మే 7న పోలింగ్ జరగనున్న నేపథ్యంలో, ప్రైవేటు సంస్థలలో పనిచేస్తున్న కర్ణాటక ఓటర్ల కు ఆయా నియోజకవర్గాల వారీగా సంబంధిత తేదీలలో వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలని ఆ ఆదేశాలలో పేర్కొన్నారు.

# పదోతరగతి పరీక్షల్లో భారతి హై స్కూల్ విద్యార్థులు ప్రతిభ



సిద్ధవటం ఏప్రిల్ 23(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) సోమవారం విడుదలైన పదో తరగతి పరీక్షల ఫలితాలలో . శ్రీ భారతి హైస్కూల్లో విద్యార్థులు ప్రతిభ చూపారని కరెస్పాండెంట్ ముక్కర వెంకట సుబ్బారెడ్డి తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుమారుడైన ముక్కర సాకేత్ 582 మార్కులు సాధించారని తొమ్మిదవ తరగతి వరకు సిద్ధవటం లోని శ్రీ భారతి హై స్కూల్ నందు విద్యను అభ్యసించారని , మంచి మార్కులు సాధించిన ఆ విద్యార్థికి పాఠశాల కరస్పాండెంట్ అభినందనలు తెలియజేశారు. కడవకల్లు లభిగ్నేష్ కు 564 మార్కులు, నారపరెడ్డి వర్షితకు 437 మార్కులు, పిడుగు శృతికి 436 మార్కులు రాగా వారిని ఆయన అభినందించారు

# నామినేషన్ కార్యక్రమం విజయవంతం చేయాలి



సిద్ధవటం ఏప్రిల్ 23(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) నేడు జరిగే రాజంపేట ఎన్డీఏ కూటమి అభ్యర్థి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం నామినేషన్ కార్యక్రమానికి నియోజకవర్గ పరిధిలోని టిడిపి,జనసేన,బీజేపీ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాజంపేట పార్లమెంటు ప్రధాన కార్యదర్శి నాగమునిరెడ్డి విజ్ఞప్తి చేశారు

# వైభవంగా శ్రీ కోదండరాముని రథోత్సవం



ఒంటిమిట్ట ఏప్రిల్ 23 తరణం విలేకరిఒంటిమిట్ట శ్రీకోదండరామస్వామి శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏడో రోజు మంగళవారం స్వామివారి రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం 10.15 గంటలకు రథోత్సవం ప్రారంభమైంది. శ్రీ సీతాలక్ష్మణ సమేత కోదండరాములవారు రథాన్ని అధిష్టించి గ్రామవీధుల్లో విహరించారు. భజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలు చేస్తుండగా భక్తులు రథాన్ని లాగారు. అడుగడుగునా భక్తులు కర్పూర నీరాజనాలు అందించారు. ఆత్మ రథికుడు, శరీరమే రథం, బుద్ధి సారథి, మనస్సు పగ్గం, ఇంద్రియాలే గుర్రాలు, విషయాలే వీధులు. ఈ రీతిలో శరీరాన్ని రథంతో పోల్చడంతో స్థూల శరీరం వేరని, ఆత్మ అందుకు భిన్నమనే ఆత్మానాత్మ వివేకం కలుగుతుంది. రథోత్సవంలో ముఖ్యంగా కలిగే తత్త్వజ్ఞానమిదే. ఈ కార్యక్రమంలో డెప్యూటీ ఈవో నటేష్ బాబు, టెంపుల్ ఇన్స్పెక్టర్ నవీన్, ఇంజినీరింగ్ అధికారులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని షాజహాన్ బాషా ను కలిసిన మూడవ వార్డు ప్రజలు.

### పార్టీ అధికారం లోకి రాగానే ప్రాధాన్యత ఇస్తామని హామీ.





మదనపల్లి ఏప్రిల్ 23, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లి పట్టణం మూడవ వార్డు ప్రజలు స్థానిక సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా ను మర్యాద పూర్వకంగా కలిశారు. ప్రజల సమస్యలు సావదానంగా విని త్వరలోనే అధికారం లోకి టిడిపి ప్రభుత్వం రానున్నదని, వచ్చిన వెంటనే అన్ని సమస్యలు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. వచ్చే నెలలో జరిగే ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి కి సైకిల్ గుర్తు పైన, రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డికి పువ్వు గుర్తుపైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రాగానే బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి చెందేలా అండగా నిలవడంతో పాటు వెనుకబడి ప్రాంతాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తామన్నారు. వచ్చేది ఎన్డీఏ ప్రభుత్వ మేనని కేంద్రం లో ప్రధాని గా మోదీ, రాష్ట్రం లో చంద్రబాబు ముఖ్యమంత్రి గా బాధ్యతలు చేపట్టి ప్రజల సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని స్పష్టం చేశారు. రామసముద్రం మండలం అరికెల పంచాయతీ టీ గొల్లపల్లి లో వైఎస్ఆర్సీపీ నాయకులు రామిరెడ్డి షాజహాన్ బాషా సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. రామి రెడ్డి కి పార్టీ కండువా కప్పి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించారు. టిడిపిలో మాత్రమే అన్ని వర్గాలకు అన్ని స్థాయిల్లో సముచిత స్థానం కల్పిస్తుందని పేర్కొన్నారు. ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని పార్టీ విజయానికి సహకరించాలని కోరారు.

## పౌర్ణమి సందర్భంగా భక్తులకు అన్నదానం




సిద్ధవటం ఏప్రిల్ 23(తరణం విలేఖరి) మాధవరం-1 గ్రామపంచాయతీ బంగారు పేటలో వెలసిన శ్రీ గంగా భవాని అమ్మవారి ఆలయంలో పౌర్ణమి సందర్భంగా ఆలయ నిర్వాహకులు ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా పార్వతీపురం,ఉప్పరపల్లి,కొత్త మాధవరం,బంగారు పేట తదితర గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకొని అన్నప్రసాదాలు స్వీకరించారు

## పదవ తరగతి ఫలితాల్లో వికసించిన సెవెన్ హిల్స్ హైస్కూల్ విద్యార్థులు.

### అభినదించిన కరస్పాండెంట్ కె.రఘునాథ్ రెడ్డి.





మదనపల్లె ఏప్రిల్ 23, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి 2024 ఫలితాల్లో పట్టణంలోని సెవెన్ హిల్స్ హైస్కూల్ విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించారు. మంగళవారం ఈ సందర్భంగా కరస్పాండెంట్ కె.రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ తమ పాఠశాలలో గ్రామీణ నేపథ్యంలో సామాన్య రైతు కుటుంబాల పిల్లలు చదువుతున్నారని వారిచే ఉత్తమ ఫలితాలు సాధించడం ఆనందంగా ఉందన్నారు. మొత్తం 600 మార్కులకుగాను వసంత్ 559, జస్మిత 552, హరిణి 542, మౌనిక 522, నందకిషోర్ 517, సాయి నవదీప్ 510 మార్కులు సాధించి సత్తా చాటారన్నారు. అదేవిధంగా 6 మంది విద్యార్థులు 500లకు పైగా,13 మంది విద్యార్థులు 400లకుపైగా మార్కులు సాధించారన్నారు. 29 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 28 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారన్నారు. ఇంతటి గొప్ప ఫలితాలు సాధించిన విద్యార్థులు, సహకరించిన ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా తమ పాఠశాలపై నమ్మకం ఉంచి విద్యార్థులను చేర్పించి అభివృద్ధికి దోహద పడుతున్న తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో మరింత అత్యుత్తమ ఫలితాల సాధనకు కృషి చేస్తామని ఆయన వెల్లడించారు. ఇందులో భాగంగా ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు చెప్పారు.

# దేశ పౌరుల సమానత్వం, వ్యక్తిగత విశ్వాసాలపై బిజెపి దాడిని ప్రతిఘటించాలి .

-రాజ్యాంగ వ్యతిరేక, చట్టవిరుద్ధ మోడీ ప్రసంగాలను "సుమోటో"గా తీసుకొని క్రిమినల్ కేసులు పెట్టాలి.

-జాతీయ సమైక్యత, సమగ్రతలకు ముప్పుతెచ్చే ప్రసంగాలపై ఎన్నికల కమిషన్ కొరడా ఝులిపించాలి.

-జాతీయ ప్రభుత్వసంస్థలను, కార్పొరేట్లకు మోడీ కారుచౌకగా అమ్మేస్తున్నారు.

-"సజ్"ల పేరుతో ఆధునిక భూస్వామ్య వ్యవస్థను తెస్తున్నారు.

-ధరలు అదుపుచేయకుండా, ప్రజలపై పన్నులభారాలు వేస్తున్నారు.

-సిపిఎం ఎన్నికల ప్రణాళిక "కరదీపిక"ను విడుదల చేసిన

### సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్.




కడప , చిన్న చౌక్, ఏప్రిల్ -23-(తరణం విలేఖరి )- ఏప్రిల్ 23వ తేదీ మంగళవారం ఉదయం 11 గంటలకు, భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) కడపజిల్లా కమిటీ కార్యదర్శి జి.చంద్రశేఖర్ కడప స్థానిక సిపిఎం జిల్లా కార్యాలయంలో 18వ సార్వత్రిక ఎన్నికలపై "ఎన్నికల ప్రణాళిక కరదీపిక" ను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ప్రెస్ మీట్ లో చంద్రశేఖర్ మాట్లాడుతూ... నేడు దేశంలోనీ పౌరుల సమానత్వం, వ్యక్తిగత విశ్వాసాలపై కేంద్రంలో అపద్దరమ్మ ప్రధానిగా ఉన్న బిజెపి నరేంద్ర మోడీ దాడిచేస్తున్నారని, ప్రజాసమస్యలను గాలికివదిలేసి, అడ్డదారిలో ఓట్లకోసం, మెజార్టీ మతస్థులను రెచ్చగొట్టడం, భయాందోళనకు గురిచేయటం ద్వారా, ఎన్నికలలో లబ్ధిపొందడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. రాజ్యాంగ వ్యతిరేక, చట్టవిరుద్ధ మోడీ ప్రసంగాలపై సుప్రీంకోర్టు, ఎన్నికలకమిషన్లూ "సుమోటో"గా తీసుకొని క్రిమినల్ కేసు నమోదుచేసి విచారించాలని కోరారు. జాతీయ సమైక్యత, సమగ్రతలకు ముప్పుతెచ్చే ప్రసంగాలపై, జాతీయ ఎన్నికలకమిషన్ కొరడా ఝులిపించాలని కోరారు. గడిచిన 10 సంవత్సరాలుగా బిజెపి, కేంద్రప్రభుత్వం జాతీయ సంస్థలన్నిటిని కార్పొరేట్లకు కారుచౌకగా అమ్మేస్తూ వచ్చారని ఆయన గుర్తుచేశారు. కార్పొరేట్ల నుండి క్విడ్ ప్రోకో విధానంద్వారా 32 వేల కోట్లరూపాయలు బిజెపి ఎన్నికల బాండ్లు సేకరించిందని, బిజెపి బహిరంగ అవినీతి చట్టబద్ధంచేసే ప్రయత్నాన్ని సుప్రీంకోర్టు ఆక్షేపిస్తూ అక్షింతలు వేసినప్పటికి, లెక్కచేయకుండా, నేడు జరుగుతున్న బిజెపి ఎన్నికల మేనిఫెస్టోలో, ఎన్నికల బాండ్స్ పై చట్టంచేస్తామని నిస్సిగ్గుగా ప్రకటించిందన్నారు. ధరలు అదుపు చేయకుండా, బ్లాక్ మార్కెట్ను నివారించకుండా ప్రజలపై మోయలేని పన్నులభారాలు వేస్తున్నారని విమర్శించారు. దేశప్రజల కట్టుబొట్టుపై, వారి ఆహారఅలవాట్లపై, వారు మాట్లాడే భాషపై, వారి జీవన విధానంపై ఆంక్షలు పెడుతున్నదని, అప్రజాస్వామిక పద్ధతుల్లో పార్లమెంటులో చర్చలేకుండా ఆడియన్స్ ల ద్వారా , దొడ్డిదారిన చట్టాలు చేస్తున్నదని, వాటిలోకొన్ని సుప్రీంకోర్టు కొట్టివేసిందని, అయినా బిజెపి మూర పు విధానాలు వదులుకోవడంలేదని విమర్శించారు. ఇవి భారతరాజ్యాంగ లక్ష్యాలకు, ఆదేశిక సూత్రాలకు విరుద్ధమైనవని దేశపౌరుల స్వాతంత్రాన్ని, స్వేచ్ఛను, హరిస్తున్న బిజెపి విధానాలపై ప్రజలు ప్రతిఘటన ఉద్యమాలలో భాగస్వాములు కావాలని కోరారు. రాష్ట్రానికి ద్రోహంచేసిన మతోన్మాద బిజెపి, టిడిపి, జనసేన కూటమిని, రాష్ట్రాన్ని మద్యం ఆంధ్రాగా మార్చి, హత్యా రాజకీయాలను ప్రోత్సహిస్తున్న, నిరంకుశ వైసీపీని 18వ సార్వత్రిక ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు.రాష్ట్రంలోని వామపక్ష, లౌకిక, ప్రజాస్వామిక పార్టీలైన "ఇండియా కూటమి"లోని ప్రధానమైన కాంగ్రెస్, వామపక్ష పార్టీల అభ్యర్థులను పార్లమెంటుకు, అసెంబ్లీ సెగ్మెంట్లకు ఎం.పీ.లుగా, ఎమ్మెల్యేలుగా గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈనెల 25వ తేదీ గురువారం ఉదయం 10 గంటలకు కడప "ప్రెస్ క్లబ్" లో "ఓటర్ల ప్రజా చైతన్యం" పై"సదస్సు" నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సదస్సుకు సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ ఎం.ఎ.గఫూర్, సిపిఐ రాష్ట్రకార్యదర్శి, మాజీఎమ్మెల్యే కామ్రేడ్ కె.రామకృష్ణ, కడపజిల్లా మాజీ జడ్పీచైర్మన్, మాజీ రాజ్యసభసభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్.తులసి రెడ్డి హాజరవుతున్నట్లు వారు తెలిపారు. కడపజిల్లాలోని పార్లమెంటు, అసెంబ్లీ సెగ్మెంట్లకు పోటీచేస్తున్న "ఇండియా కూటమి" లోని కాంగ్రెస్, సిపిఐ, అభ్యర్థులు కూడా హాజరవుతారని, కడపజిల్లాలోని ఏడు నియోజకవర్గాలనుండి సిపిఎం నాయకత్వం హాజరవుతుందని ఆయన తెలిపారు. ఈ ప్రెస్ మీట్ లో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.మనోహర్, ఎ.రామ్మోహన్, సిపిఎం జిల్లాకమిటీ సభ్యులు కె.శ్రీనివాసులు రెడ్డి, బి.దస్తగిరి రెడ్డి, సిపిఎం కడప నగరకమిటీ సభ్యులు ఎస్.రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# వైకాపాలో ఎమ్మెల్యేగా గెలిచి పార్టీలు మారిన అదే పార్టీపై విమర్శలు..

### నామినేషన్ దాఖలు చేసిన గూడూరు అభ్యర్థి మేరిగా మురళీధర్




నెల్లూరు ఏప్రిల్ 23(తరణం బ్యూరో )వైకాపాలో ఎమ్మెల్యేగా గెలిచి పార్టీలు మారి నేడు అదే పార్టీపై విమర్శలు చేస్తున్నారని,వారికి ప్రజలు బుద్ధి చెప్పాలని వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ కోరారు.గూడూరు పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆయన..స్వచ్ఛఆంధ్ర సంస్థ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ,ఎల్లసిరి గోపాల్ రెడ్డి తదితరులతో కలిసి ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామ పత్రాలు సమర్పించారు.గూడూరు పట్టణంలో వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ నామ పత్రాల కార్యక్రమం అట్టహాసంగా జరిగింది.నియోజక వర్గంలోని అన్నీ మండలాల నుండి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వేలాదిగా తరలివచ్చారు.దీంతో గూడూరు పుర వీధులు జనంతో కిక్కిరిసాయి..ముందుగా సత్రపు వీధిలో కొలువై ఉన్న శ్రీ రాజరాజేశ్వరి దేవాలయంలో అభ్యర్థి మేరిగ మురళీధర్,స్వచ్ఛఆంధ్ర సంస్థ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ,నాయకులు ఎల్లసిరి గోపాల్ రెడ్డి,చేవూరి విజయమోహన్ రెడ్డి,పురపాలక సంఘం మాజీ చైర్ పర్సన్ కోడూరు కల్పలత, నియోజక వర్గ పరిశీలకులు ఎం.ఆర్.సి రెడ్డి,పట్టణ అధ్యక్షుడు బోమిడి శ్రీనివాసులు తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం భారీ ర్యాలీ జరిగింది.నేతలందరూ ర్యాలీగా సబ్ కలెక్టర్ కార్యాలయానికి చేరుకున్నారు.సబ్ కలెక్టర్ కార్యాలయంలో వైకాపా అభ్యర్థి మేరిగ మురళీధర్..స్వచ్ఛఆంధ్ర సంస్థ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ,నాయకులు ఎల్లసిరి గోపాల్ రెడ్డి,కుమార స్వామి రెడ్డి,చేవూరు విజయమోహన్ రెడ్డితో కలిసి నామ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అందజేశారు.ఈ సందర్భంగా అభ్యర్థి మేరిగ మురళీధర్ మాట్లాడుతూ... వైకాపాలో ఉండి ఎమ్మెల్యేగా గెలిచి పార్టీలు మారిన వారు వైకాపాపై ఆరోపణలు చేస్తున్నారని, ప్రజలు తగిన బుద్ధి చెబుతారని తెలిపారు.సీఎం జగన్ కన్నా...చంద్రబాబు ఎక్కువ పథకాలు ఇస్తానని ప్రచారం చేస్తున్నారని,ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో నమ్మరని పేర్కొన్నారు.ప్రతిపక్ష ఎమ్మెల్యే అభ్యర్థి నేను లోకల్ అంటూ ప్రచారం చేస్తున్నారని..కానీ నియోజక వర్గ ప్రజలు నన్ను ఆత్మ బంధువుగా భావిస్తున్నారని ఆయన వివరించారు.ఇంకా ఎమ్మెల్సీ బల్లి కల్యాణ్ చక్రవర్తి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో నియోజక వర్గ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు గణితం పై ఆసక్తిని పెంచాలి

### ..ప్రిన్సిపల్ డాక్టర్ ఐ.విజయ బాబు



(అనకాపల్లి.ఏప్రియల్23, తరణం ప్రతినిధి)డాక్టర్ వి.ఎస్.కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) విశాఖపట్నం నందు ఆంధ్ర ప్రదేశ్ కమిషనర్ ఆఫ్ కాలేజ్ ఎడ్యుకేషన్ ఆదేశాల మేరకు ఈనెల 16,వ తేదీ నుండి 22వ తారీకు వరకు సింగల్ మేజర్ సబ్జెక్ట్ మ్యాథమెటిక్స్ నందు ట్రైనింగ్ ఆఫ్ ట్రైనర్స్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగినది.ఈ ఐదు రోజుల రెసిడెన్షియల్ ప్రోగ్రాం నకు జోన్ లో ఉన్నటువంటి వివిధ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి మ్యాథమెటిక్స్ లెక్చరర్స్ 36 మంది పాల్గొన్నారు మరియు నలుగురు కి రిసోర్స్ పర్సన్స్ గా పాల్గొన్నారు.11 సెషన్స్ ఆన్లైన్లోనూ ఏడు సెషన్స్ ఆఫ్లైన్లోనూ జరిగినవి.ఈ కార్యక్రమంలో భాగంగా ఈరోజు వీడ్కోలు కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ విజయ బాబు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమమునకు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి. జయ అకడమిక్ కో-ఆర్డినేటర్ డాక్టర్ డి .శ్రావణ్ కుమార్, మరియు ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ డాక్టర్ కె. రవిబాబు మరియు డాక్టర్ పి.ఉమామహేశ్వరరావు మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.ఈ ఐదు రోజులకు ట్రైనింగ్ ప్రోగ్రాంలో నేర్చుకున్నటువంటి అంశాలను పార్టిసిపెంట్స్ అందరూ విద్యార్థులకు గణితము పై ఆసక్తి కనబరిచే విధంగా పాఠ్యాంశాలను బోధించాలని విద్యార్థులు అందరూ గణితంపై మక్కువ ఏర్పరచుకునే విధంగా వారికి తర్ఫీదు ఇవ్వాలని కోరారు.

# అమ్మవారి దయ, కరుణాకటాక్షాలు అందరిపై ఉండాలి.

## .కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి

శేరిలింగంపల్లి, ఏప్రిల్ 23 (,తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ గ్రామం లో శ్రీ శ్రీ కోమటికుంట కట్ట మైసమ్మ అమ్మవారి నూతన విగ్రహ ప్రతిష్ఠ మహొత్సవ వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నిర్వహించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ ఎన్టీఆర్ గర్, తాజ్ నగర్, సోఫా కాలనీ సొసైటీ అధ్యక్షులు విఠల్ పూజలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వారిని శాలువతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. అనంతరం గచ్చిబౌలిడివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామ దేవతలను పూజించడం తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలలో భాగమని, అమ్మవారి దయతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని అన్నారు. అమ్మవారి ఆలయ విగ్రహ ప్రతిష్ఠ మహొత్సవంలో పాల్గొనడం అదృష్టకరం అన్నారు. ప్రజలపై అమ్మవారి చల్లని చూపు తప్పక ఉంటుందని పేర్కొన్నారు. గచ్చిబౌలి డివిజన్ లో ఆలయాల అభివృద్ధికి ఎల్లప్పుడూ ముందుంటానని అన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని



భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ ఎన్టీఆర్ గర్, తాజ్ నగర్, సోఫా కాలనీ కాలనీ వాసులు, భక్తులు, పిల్లలు, సీనియర్ నాయకులు, డివిజన్ నాయకులు, స్థానిక నేతలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వ్యక్తి మిస్సింగ్



శేరిలింగంపల్లి ఏప్రిల్ 23 (తరణం ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జికె వి ప్రసాద్ కనిపించకుండా పోవడం వలన అతని భార్య మియాపూర్ పోలీస్ స్టేషన్ లో కంప్లైంట్ చేశారు. పోలీసులు విచారణ చేస్తామని చెప్పారు. కెవి ప్రసాద్ రెడ్డి వయస్సు 46 సంవత్సరాలు హైదరాబాద్ లోని టెక్ మహీంద్రాలో సాఫ్ట్వేర్ ఇంజనీర్ గా పనిచేస్తున్నాడు అతను రెండు రోజుల కింద ఆఫీసువెళ్లాడు ఉదయం 9 20 గంటలకు ఇంటి నుండి ఆఫీసుకు బయలుదేరాడని విచారణలో ఆఫీసులో విచారణ చేస్తే అతను ఆఫీసుకు రాలేదని తెలిపారు. ఆఫీసుకు అతను తన మొబైల్ ను ఇంట్లో మాత్రమే ఉంచేవాడు గతంలో అతనుకొన్ని ఆరోగ్య సమస్యల కారణంగా పడిపోయాడు అతనికి కుటుంబ ఆర్థిక సమస్యలు లేవు గల్లంతైన వ్యక్తి సమాచారం ఎవరికైనా తెలిస్తే పిఎస్ మియాపూర్ కు తెలియచేయలను పోలీస్ లు తెలిపారు.

# హనుమాన్ జయంతి సందర్భంగా వేముకుంట ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన..కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్

శేరిలింగంపల్లి, ఏప్రిల్ 23 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గం హనుమాన్ జయంతి పర్వదినాన్ని పురస్కరించుకుని చందనగర్ డివిజన్ పరిధిలోని వేముకుంటా శివాలయం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం డివిజన్ యువ నాయకులు దొంతి కార్తిక్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమాన్ని ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జేరిపేటి జైపాల్ తో కలిసి ప్రారంభించిన శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్. అనంతరం వెంకయేశ్వర్ ఆలయంలో కె.ఎస్.బేకరీ, కె గ్రిల్ అధినేత కట్ల శేఖర్ రెడ్డి ఏర్పాటు చేసిన మజ్జిగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, సత్యనారాయణ గౌడ్, మాజీ కౌన్సిలర్ సునీత ప్రభాకర్ రెడ్డి, అధ్యక్షులు అలీ, హరి కిషన్, కట్ల శేఖర్ రెడ్డి, చందర్ రావు, కృష్ణ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సౌందర్యరాజన్, ఎండి గౌస్, అక్బర్, శ్రీనివాస్ చారి, నరేందర్, అనిల్, పి.వెంకటేశ్వర్లు, దీపక్, వంశీ, రాజేందర్, రాములు, నరేష్ గౌడ్, మల్లేష్, ఉపేందర్, విఘ్నేష్, ప్రవీణ్, పృదివి రాజ్, మహిళలు కవిత, సంగీత, శాంత, డివిజన్ నాయకులు,





ప్రజలు, నాయకులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# హస్తం గుర్తుకు ఓటు వేయండి, చేవెళ్ల ఎంపీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించండి

## హాఫీజ్ పెట్ డివిజన్ కార్పొరేటర్. .పూజిత జగదీశ్వర్ గౌడ్



శేరిలింగంపల్లి, ఏప్రిల్ 23 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని హాఫీజ్ పెట్ డివిజన్ నందిని నగర్, అంబేద్కర్ నగర్ నందు చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్.జి.రంజిత్ రెడ్డి కుటుంబ సభ్యులు, హాఫీజ్ పెట్ డివిజన్ కార్పొరేటర్ పూజిత జగదీశ్వర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్.జి.రంజిత్ రెడ్డికి సంపూర్ణ మద్దతుగా నిలవాలని, శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థికి ఓటు వేసి భారీ మెజార్టీట్ తో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయరాలు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హనుమాన్ జయంతి యాగాలు హొమాలు మహా అన్నదానం

ఖానాపూర్ ఏప్రిల్ 23(తరణం బ్యూరో ) భక్త హనుమాన్ జయంతి ఖానాపూర్ పట్టణంలో ఘనంగా జరిగింది పట్టణంలోని శ్రీరామ్ నగర్ సీతారామచంద్ర ఆలయంలో లో గల కోయ హనుమాన్ కు దీక్షాపరులు హనుమాన్ చాలీసా తో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు తిమ్మాపూర్ వడ్డెవాడలో గాంధీనగర్లం,జంగల్ హనుమాన్ తో పాటు పట్టణం నడిబొడ్డులో గల పద్మావతి నగర్ లోని శ్రీ లక్ష్మి వెంకటేశ్వర ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో సుప్రభాత సేవ పుణ్యా వచనం అగ్ని ప్రతిష్ట హవనము శత్రు నివారణ హనుమత్ మంత్ర పారాయణం ఆలయ అర్చకులు. సందీప్ శర్మ ఆధ్వర్యంలో పూజలు ఘనంగా జరిగాయి ఆలయ కమిటీ అధ్యక్షులు అడ్డగట్ల రమ రాజన్న పుప్పల మురళి తొ పాటుగా పలు జంటలు హొమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం వైస్ చెర్మన్ సంతోష్ తో పాటు తోట సత్యం నిమ్మల రమేష్ లక్ష్మణ్ హనుమంతు శ్రీనివాస్ తదితర నాయకులు పాల్గొన్నారు పలు ఆలయాల్లో మహా అన్నదాన కార్యక్రమం జరిగింది ఆయా ఆలయ కమిటీలతో పాటు హనుమాన్ దీక్షాపరులు వేద పండితులు చక్రపాణి వాసుదేవాచార్యులు నరసింహమూర్తి సందీప్ శర్మ శ్రీనివాస శర్మ నాగరాజు శర్మ రాఘవ శర్మ మున్నా పంతులు రాజు శర్మ సూచనల మేరకు హనుమాన్



జయంతి సందర్భంగా పట్టణంలో గల హనుమాన్ ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి మంగళవారం సాయంత్రం హనుమాన్ పల్లకీ సేవా పట్టణంలో ఊరేగింపు నిర్వహి0చారు

# ఎమ్మెల్యే బొజ్జు పటేల్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు



ఖానాపూర్. ఏప్రిల్ 23(తరణం బ్యూరో ) ఖానాపూర్ ఎమ్మెల్యే. బొజ్జు పటేల్ సమక్షంలోకాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు మంగళవారం జరిగాయి ఖానాపూర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో. జిల్లా మాల మహానాడు అధ్యక్షులు దాసరి రాజన్న పట్టణానికి చెందిన ముదిరాజ్ సంఘం సభ్యులు, మాజీ సర్పంచ్ బక్క శెట్టి లక్ష్మణ్, మాజీ బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బక్క శెట్టి కిషోర్, మున్నూరు కాపు సంఘం నాయకులు ఇస్తరి రాములు, పలు పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు ఉన్నారు సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇన్ని సంవత్సరాలు పాలన చేసిన ఏ ప్రభుత్వం కూడా ఇచ్చిన హామీలు నెరవేర్చుకోలేదని కాంగ్రెస్ పార్టీ గెలిచిన నాలుగు నెలల్లోనే ప్రజల కోసం ప్రవేశపెట్టిన ఆరుగ్యారంటీలలో మూడు గ్యారంటీలను అమలు చేసిందని కాంగ్రెస్ పార్టీ ప్రజల కోసం పనిచేస్తుందని ఎంపీ ఎలక్షన్లో కూడా ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ ని భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు ఈ కార్యక్రమంలోఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం వైస్ చైర్మన్ కావలి సంతోష్ కౌన్సిలర్స్ నాయకులు జన్నారపు శంకర్ పరిమి సురేష్ షబ్బీర్ పాషా మండల అధ్యక్షులు దోనికెనీ దయానంద్, పట్టణ అధ్యక్షుడు నిర్మల రమేష్, నాయకులు తోట సత్యం, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఎన్నికల్లో బిజెపిని ఓడించాలి

## కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు బాణావత్ గోవింద్ నాయక్



ఖానాపూర్ ఏప్రిల్ 23(తరణం బ్యూరో ) పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వని ఓడించాలని కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు బాణావత్ గోవింద్ నాయక్ అన్నారు దేశంలో దేశ సమైక్యతకు సమగ్రతాకు ముప్పు తెస్తున్న బిజెపి ప్రభుత్వని గద్దెదించాలని సూచించారు. బిజెపి ప్రభుత్వం దేవుళ్ళ పేరిట ప్రజలను విభజిస్తూ పాలిస్తుందన్నారు మరోసారి అధికారం వస్తే రాజ్యాంగాన్ని మర్చి దాని స్థానంలో మనువాదన్ని తీసుకొచ్చే ప్రమాద ఉందన్నారు బిజెపి ప్రభుత్వం ఈ 10 ఏండ్ల కాలంలో రైతు వ్యతిరేక విధానాలను నల్లచట్టాలను కార్మిక వ్యతిరేక చట్టాలను అమలు చేస్తుందనివిమర్శించారు. ప్రభుత్వరంగా సంస్థలను కార్పొరేటర్లకు అప్పనంగా అప్పజెప్పిందని అన్నారు నిత్యావసర సరుకుల ధరలను పెంచుతు ప్రజలపై భారలు మోపుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి ప్రభుత్వం లొ ధనవంతులు మరింత ధనవంతులు అయ్యారని పెదాలు మరింత పెదవాళ్ళు గా ఉన్నారన్నారు. దేశ సంపదను అదని. అంబానీలకు దోచుపెడుతుందని గోవింద్ అన్నారు

# సంగారెడ్డి జిల్లా మహిళా మోర్చా కార్యదర్శిగా డి. స్రవంతి రెడ్డి నియామకం



పఠాన్ చేరు, ఏప్రిల్ 23 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గంలోని బొల్లారం మున్సిపల్ మాజీ మహిళా మోర్చా అధ్యక్షురాలు డి.స్రవంతి రెడ్డిని సంగారెడ్డి జిల్లా మహిళా మోర్చా కార్యదర్శిగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకురాలు, హైదరాబాద్ మహిళా మోర్చా పార్లమెంట్ కన్వీనర్, మెదక్ మహిళా మోర్చా ఇంచార్జి దశరథ లక్ష్మి, సంగారెడ్డి జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు మాధురి ఆనంద్, జిల్లా మహిళా మోర్చా కార్యదర్శిగా డి.స్రవంతి రెడ్డిని ఎన్నుకున్నట్టు నియామక పత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా డి.స్రవంతి రెడ్డి మాట్లాడుతూ..పార్టీ నాపై నమ్మకముంచి పార్టీ భాధ్యతలు అప్పగించినందుకు జిల్లా ముఖ్య నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. పదవికి శక్తివంచన లేకుండా పనిచేసి పార్టీ అభివృద్ధి కోసం పాటు పడుతనని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి టీ. మేఘన రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బొజ్జు పటేల్



ఖానాపూర్ ఏప్రిల్ 23(తరణం బ్యూరో ) ఉట్నూర్ మండల కేంద్రంలోని లక్కారం, కేబి నగర్ కాలనిలో హనుమాన్ జయంతి వేడుకలను హనుమాన్ జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఖానాపూర్ నియోజవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ తో పాటు ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జెండాను ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, హనుమాన్ జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

24.04_Thur-Tharanam 1-8.qxd 4/23/2024 8:45 PM Page 6



# విశాఖ స్టీల్ ప్లాంట్ పై టీడీపీ,బీజేపీ తమ వైఖరి స్పష్టం చేయాలి

## విశాఖలో సీఎం జగన్ వ్యాఖ్యలు

(విశాఖపట్నం.ఏప్రిల్ 23, తరణం ప్రతినిధి)విశాఖ స్టీల్ ప్లాంట్ విషయంలోటీడీపీ,బీజేపీ పార్టీలు తమ వైఖరిని స్పష్టం చేయాలని ఏపీ సీఎం జగన్ చెప్పుకొచ్చారు. మంగళవారం మేమంతా సిద్ధం బసలో ఉన్న జగన్ను స్టీల్ప్లాంట్ కార్మిక సంఘాల నేతలు మర్యాద పూర్వకంగా కలుసుకుని సమస్యలు ప్రస్తావించారు.అయితే టీడీపీ, బీజేపీవి ఎన్నికల కోసం పొత్తులని,ఈ రాష్ట్ర ప్రయోజనాలపై అవి పొలిటికల్ డ్రామాలాడుతున్నాయని జగన్ ఆరోపించారు.విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణకు వైసీపీ వ్యతిరేకమేనని తొలినుంచీ చెప్పుకొస్తోందని, తామెప్పుడూ విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట సమితి కార్మిక సంఘం నాయకులకు అండగా ఉంటామని జగన్ స్పష్టం చేశారు.ఇంకా సీఎం ఏమన్నారంటే..వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అంశంలో ఈ రాష్ట్ర ప్రభుత్వం, వైసీపీ కార్మికులకు మద్దతుగా నిలుస్తుందని జగన్ తెలిపారు. స్టీల్ ప్లాంట్ కార్మికుల తరపున తొలుత గొంతెత్తింది ఈ ప్రభుత్వం,వైసీపీయేనన్నారు. అదే విధంగా స్టీల్ప్లాంట్ ప్రైవేటీకరణ సమస్యకు పరిష్కారాలను ప్రతిపాదిస్తూ తమ ప్రభుత్వమే ప్రధానికి లేఖ రాసిందని గుర్తు చేశారు. స్టీల్ప్లాంట్ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం కూడా చేశామని, ఈ విషయంలో ఈ రాష్ట్ర ప్రభుత్వం,వైసీపీది రాజీలేని ధోరణి అని జగన్ స్పష్టం చేశారు.ఇనుప ఖనిజం గనుల్ని శాశ్వతంగా కేటాయించడం వల్ల ప్లాంట్ పరిస్థితి మెరుగుపడు తుందని,విశాఖ స్టీల్ ప్లాంట్ పునరుద్ధరణకు తాము శక్తివంచన లేకుండా శ్రమిస్తున్నామని,కేంద్ర ప్రభుత్వంపై నిరంతరం ఒత్తిడి తెస్తున్నామని సీఎం జగన్ తెలిపారు.ఈ ఎన్నికల్లో వైజాగ్ స్టీల్ప్లాంట్ కార్మికుల మద్దతును కోరే నైతికత కేవలం వైసీపీకి మాత్రమే ఉందని,తమ పార్టీ మాత్రమే కార్మికు లకు అండగా నిలిచిందన్నారు.ఈ అంశంపై



ప్రతిపక్ష పార్టీల్నైన టీడీపీ, బీజేపీ రెండూ విభిన్న నిర్ణ యం ప్రకటించాయని,ఎన్నికల కోసం పొత్తు పెట్టుకున్న ఈ రెండు పార్టీలూ స్టీల్ప్లాంట్పై నిర్ణయా న్ని ఇంతవరకు స్పష్టం చేయకుండా రాష్ట్ర ప్రయోజనాలపై దెబ్బ కొడుతున్నాయని సీఎం జగన్ మండిపడ్డారు.'కూటమిగా ఏర్పడిన (టీడీపీ,జనసేన, బీజేపీ) పార్టీలు స్టీల్ ప్లాంట్ విషయంలో తమ నైతికతను, విలువలు మరిచాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఉచిత అంబలి కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బొజ్జు పటేల్



ఖానాపూర్ (కడ0ఏప్రిల్ 23(తరణం బ్యూరో ) ప్రతి ఏటా నిర్వహించే ఉచిత అంబలి కేంద్రాన్ని ఖానాపూర్ ఎమ్మెల్యే భోజనం పటేల్ ప్రారంభించారు కడం మండలంలోని నచ్చన్ ఎల్లాపూర్ గ్రామంలో బొడ్డు గంగన్న ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత అంబలి కేంద్రాన్ని ప్రజలకు అంబలిని పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వేసవి కాలంలో అంబలి కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజలకు ఉచితంగా అందించడం అభినందనీయమన్నారు. ప్రజలు ఈ అంబలి కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి పార్టీ ల టిడిపి అభ్యర్థి షాజహాన్ భాషా గెలుపు కు కృషి చేస్తాం.

## నాయీబ్రాహ్మణ సాధికారిక సమితి.

మదనపల్లి ఏప్రిల్ 23, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లి నియోజకవర్గం ఉమ్మడి పార్టీ ల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ భాషా గెలుపు కు అన్ని విధాలుగా కృషి చేస్తామని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయీబ్రాహ్మణ సాధికారిక సమితి సభ్యులు మంగళ ప్రభాకర్ పేర్కొన్నారు. మంగళవారం మంగళ ప్రభాకర్ ఆధ్వర్యంలో మదనపల్లి నియోజకవర్గ నాయీ బ్రాహ్మణ సంఘం సభ్యులు, నాయీ బ్రాహ్మణ సోదరులు అభ్యర్థి షాజహాన్ భాషా ను కలసి గెలుపు కు కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మంగళ ప్రభాకర్ మాట్లాడుతూ నాయీ బ్రాహ్మణులు అభివృద్ధి చెందింది తెలుగుదేశం పార్టీతోనే అని గుర్తు చేశారు. ఫెడరేషన్ ఏర్పాటు చేసి సబ్సిడీ రుణాలు ఇచ్చిన ఘనత టిడిపి దే నన్నారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారం లోకి వచ్చాక నాయి బ్రాహ్మణులకు అన్యాయం జరిగిందన్నారు. నిధులు లేని కార్పొరేషన్ ఏర్పాటు చేసి, ఆదరణ పథకం క్రింద పనిముట్లు ఇవ్వకపోవడాన్ని ఖండించారు. ఈ సార్వత్రిక ఎన్నికల్లో నాయి బ్రాహ్మణు లందరూ టిడిపి వెంటే ఉంటూ గెలుపు కు కృషి చేస్తారని చెప్పారు. ఈ



కార్యక్రమంలో మంజునాథ్, మనోహర, నరేంద్ర, ఈశ్వర్, నాగరాజు, పాపన్న, మంజు, రామకృష్ణ, నవీన్, మదన్ లు పాల్గొన్నారు.

# నేటి నుండి స్కూళ్లకు ఎండాకాలం సెలవులు



శేరిలింగంపల్లి, ఏప్రిల్ 23 (తరణం ప్రతినిధి):తెలంగాణలో ఏప్రిల్ 24 నుండి వేసవి సెలవులు ప్రారంభం కానున్నాయి. దీంతో వేసవి సెలవులను హాయిగా ఎంజాయ్ చేసేందుకు విద్యార్థులు సిద్ధమవుతున్నారు. రేపటి నుంచి 50 రోజుల పాటు ఎంజాయ్ చేసేందుకు ప్లాన్ వేసుకున్నారు. తెలంగాణలో మార్చి15 నుండి హాఫ్ డే స్కూల్స్ ప్రారంభం కాగా ఏప్రిల్ 23 తో ముగిసాయి. దీంతో ఏపీ, తెలంగాణలోని అన్ని పాఠశాలలు రేపటి నుంచి జూన్ 11వరకు వేసవి సెలవులను ప్రభుత్వం ప్రకటించింది. అసెస్మెంట్-2 పరీక్షలు సోమవారంతో ముగిసాయి. పేరెంట్స్ మీటింగ్ నిర్వహించి ఆన్ లైన్ ప్రోగ్రెస్ కార్డులు మంగళవారం అందజేశారు. జూన్ 11వరకు విద్యార్థులకు దాదాపు 50 రోజుల పాటు వేసవి సెలవులు ఉండనున్నాయి. ఆ తర్వాత జూన్ 12 నుంచి ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు పునఃప్రారంభమవుతాయి. ఈ మేరకు అధికారులు ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేశారు.

# త్రాగునీటి ఎద్దడిపై ప్రత్యేక దృష్టి సారించాలి

### -ఉపాధి హామీ పథకం ద్వారా అర్హులందరికీ పనులు కల్పించాలి
### -జిల్లా కలెక్టర్ అభిషిక్త కిషోర్





రాయచోటి, ఏప్రిల్ 23( తరణం బ్యూరో)జిల్లాలో త్రాగునీటి ఎద్దడి నివారణపై ప్రత్యేక దృష్టి సారించి సమస్య పరిస్కరించాలని జిల్లా కలెక్టర్ అభిషిక్త కిషోర్ అధికారులకు సూచించారు.మంగళవారం విజయవాడ, సీఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుండి పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరా, ఎంజిఎన్ఆర్ఈజిఎస్, వేసవిలో విద్యుత్ సరఫరా, తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డిసమీక్ష నిర్వహించారు.కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అభిషిక్త కిషోర్, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, డ్వామా పీడీ మద్దిలేటి, ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్ ఈ సురేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.విడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్అభిషిక్త్ కిషోర్ అధికారులతో మాట్లాడుతూ...వర్షాభావ పరిస్థితులతో జిల్లాలో నెలకొన్న త్రాగునీటి ఎద్దడిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జిల్లాలో మొత్తం 5450 హ్యాబిటేషన్స్ ఉన్నాయని ప్రస్తుతం 80 హాబిటేషన్లో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయడం జరుగుతోందని నీటి సమస్య పై యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలన్నారు. గ్రామపంచాయతీలు, హ్యాబిటేషన్లు మరియు మున్సిపాలిటీ పరిధిలో తాగునీటికి ఇబ్బందులు లేకుండా ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ప్రతిరోజు పర్యవేక్షణ చేయాలన్నారు. ఏప్రిల్, మే, జూన్, ఈ మూడు నెలలు క్షేత్రస్థాయిలో తాగునీటి సమస్య రాకుండా అధికారులు యాక్టివ్ గా ఉండాలన్నారు.జిల్లాలోని తాగునీటి పథకాలను పరిశీలించి వీటి ద్వారా ప్రజలకు నీటి సరఫరా చేయాలన్నారు.ప్రజలు నీటి సమస్య పరిష్కారానికి ఆర్డబ్ల్యు ఎస్ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెంబర్ 9032430230 కి ఫోన్ చేసి నీటి సమస్య పరిష్కరించుకోవాలన్నారు.వేసవిలో విద్యుత్ సమస్య తలెత్తకుండా చూడాలని ఏపీఎస్పీడీసీఎల్ అధికారులను ఆదేశించారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా అర్హులైన పేదలందరికీ జాబ్ కార్డులు మంజూరు చేసి పని కల్పించాలన్నారు. ఈ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతంలోని ప్రజలకు మెరుగైన జీవనోపాధి కల్పించే విధంగా అధికారులు కృషి చేయాలని పనిచేసే ప్రాంతంలో కూలీలకు ప్రభుత్వ నియమ నిబంధన ప్రకారం నీరు, సేమియానా, ఫస్ట్ ఎయిడ్ బాక్స్, వంటి అన్ని వసతులు ఉండేటట్లు చూడాలన్నారు.

# నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి




రాజంపేట.ఏప్రిల్. 23 (తరణం ప్రతినిధి)ఎన్ డి ఏ కూటమి అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి బుధవారం రాయచోటి కలెక్టరేట్ లో నామినేషన్ కార్యక్రమానికి బీజేపీ, జనసేన, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ పిలుపునిచ్చారు. మంగళవారం మన్నూరులోగల పార్లమెంట్ పార్టీ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశంలో సాయి లోకేష్ మాట్లాడుతూ ఉదయం 11 గంటలకు నామినేషన్ దాఖలు అనంతరం రాయచోటిలోని ఎస్ ఎన్ కాలనీ నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు జరుగు ర్యాలీలు అందరూ పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ యాదవ్, నాయకులు రాంప్రసాద్, షబ్బీర్ రహ్మద్, హిమగిరి యాదవ్, వి.వి రమణ, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యూచర్ మైండ్స్ లో ఘనంగా రోబో ఎక్స్పో

రాజంపేట. ఏప్రిల్. 23 (తరణం ప్రతినిధి) రాజంపేట పట్టణంలోని ఫ్యూచర్ మైండ్స్ పాఠశాలలో కరస్పాండెంట్ నందకిషోర్ ఆధ్వర్యంలో మంగళవారం రోబోటిక్ ఎగ్జిబిషన్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విద్యాశాఖ అధికారులు రఘునాథరాజు, సుబ్బరాయుడు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత వేణుగోపాల్ నాయుడు, హెల్పింగ్ హాండ్స్ అధ్యక్షులు పి. వెంకటరమణ, ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ అధ్యక్షులు వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొని రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు రూపొందించిన రోబోటిక్స్ ప్రదర్శనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోవు తరాలలో రోబోలు ద్వారానే ప్రపంచం ముందుకు వెళుతుందని, ఈ విషయాన్ని గుర్తించి విద్యార్థులచే ఇటువంటి కార్యక్రమం నిర్వహించడం జిల్లాలోనే ప్రప్రథమమని తెలిపారు. ఫ్యూచర్ మైండ్స్ పాఠశాల ప్రయోగాలకు మారుపేరుగా నిలుస్తోందని కరపాండెంట్ నందకిషోర్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో రోబో కిడ్జ్ కంపెనీ ప్రతినిధులు యశోద, ఫ్యాకల్టీ అర్చన, మానవత స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు అబ్దుల్లా, అతిరాల గిరి ప్రదక్షిణ కమిటీ అధ్యక్షులు సిద్ధ లింగారెడ్డి, కార్యదర్శి పోకల ప్రభాకర్,



ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ కార్యదర్శి ప్రభాకర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ ఎస్ సి లో ప్రతిభ సాటిన ఆనంద్ సింగ్



కడప ఏప్రిల్ 22 (తరణం సిటీ రిపోర్టర్) ఇష్టంతో కష్టపడితే విజయం సొంతమవుతుందని పారస్మల్ ఆనంద్ సింగ్ రుజువు చేశారు. చిన్నప్పటి నుంచి ఇష్టపడి చదవడంలో శ్రద్ధ చూపడం వలన ఎస్ ఎస్ సి లో అత్యధిక మార్కులు సాధించడం సులువు అయినది. తండ్రి పారిస్ వ్యాపారం చేస్తూ ఉంటాడు తాను మాత్రం చదువుపై శ్రద్ధచూపి ఇష్టంతో కష్టపడి అత్యధిక మార్కులు సాధించడం గమనార్హం. మారుతి నగర్ లోని నాగార్జున మోడల్ స్కూల్ నందు చదువుతూ తల్లిదండ్రులు ప్రోత్సాహంతో అనునిత్యం చదువు పైన శ్రద్ధతో చదవడం వల్ల 577 మార్కులు సాధించి తోటి విద్యార్థులకు మార్గదర్శకం కావడం భవిష్యత్తులో శుభదాయకం. తన కొడుకు అత్యధిక మార్కులు సాధించడం పైన తండ్రి హరిశంకర్ పారస్మల్ తల్లి ధని దేవి సంతోషాన్ని వ్యక్తపరిచారు భవిష్యత్తులో ఎన్నెన్నో విజయాలు సాధించాలని కోరుకున్నారు. మేము చదువుకునే అవకాశం ఉన్న వ్యాపారంలో ఉన్నామని మా కొడుకు మాత్రం బాగా చదువుకొని మంచి మార్కులతో భవిష్యత్తు కు బంగారు బాట వేసుకుంటున్నాడని అన్నారు.

# చదిపిరాళ్ళ లో వైసీపీ జెండా రెపరెపలు

## వైసీపీ నినాదాలతో జనసంద్రమైన చదిపిరాళ్ళ గ్రామం సాయినాథ్ శర్మ ఆధ్వర్యంలో భారీ చేరికలు.





కమలాపురం, ఏప్రిల్ 23(తరణం విలేకరి)కమలాపురం మండలం టీ చదిపిరాళ్ళ గ్రామం సోమవారం నాడు జై జగన్ నినాదాలతో వైసీపీ జనసంద్రంగా మారింది. కమలాపురం నియోజకవర్గ ప్రజా సేవకుడు వైసీపీ నాయకుడు కాశీ భట్ల సత్య సాయినాథ్ శర్మ ఆధ్వర్యం లో వందకు పైగా కుటుంబాలు శాసన సభ్యులు రవీంద్రనాథ్ రెడ్డి సమక్షంలో వైసీపీ కి స్వచ్ఛందంగా మద్ధతు పలికారు. గ్రామ మాజీ ఎంపిటిసి వెంకట సుబ్బారెడ్డి ఆయన కుమారుడు మధుసూధన్ రెడ్డి మాజీ సర్పంచ్ లు మాజీ వార్డ్ మెంబర్ లు ప్రస్తుత వార్డ్ మెంబర్ లు భారీ సంఖ్యలో గ్రామం లోని ప్రజలు ఉత్సాహంగా కేరింతలు ఊలలు వేస్తూ పూలవర్షం కురిపిస్తూ స్వాగతం పలికారు. మహిళలు అత్యంత ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ నాయకులకు స్వాగతం పలకడం ఈ గ్రామంలో ప్రధాన విశేషం ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో శాసనసభ్యులు రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు పేద ప్రజల కు వరంగా మారాయన్నారు. జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పట్ల నిజాయితీగా ప్రజలు ఈ ఎన్నికలలో మద్దతు పలుకుతున్నారన్నారు. కమలాపురం నియోజకవర్గం ప్రజా సేవకుడు వైయస్సార్ పార్టీ నాయకుడు కాశీ భట్ల సత్య సాయినాథ్ శర్మ మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో అమలాపురం నియోజకవర్గంలో వైసిపి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కమలాపురం నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా రవీంద్రనాథ్ రెడ్డి ని భారి మెజారిటీతో గెలిపించి , కమలాపురం నియోజకవర్గం లో చరిత్ర తిరగరాయాలన్నారు. ప్రజల సంక్షేమంగా ధ్యేయంగా పనిచేస్తున్న జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా కొనసాగించడానికి ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యాలని పిలుపునిచ్చారు. గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యుడు వెంకటసుబ్బారెడ్డి ఆయన కుమారుడు మధుసూదన్ రెడ్డిలను దళిత కాలనీ నాయకుడు భాస్కర్ ను సాదరంగా పార్టీ లోకి ఆహ్వానించారు. పార్టీలోకి చేరిన నాయకులు ప్రజలు మాట్లాడుతూ నిజాయితీకి నిబద్ధతకు కట్టుబడి వైఎస్సార్ పార్టీకి రాము ఓటు వేసి భారీ మెజారిటీతో వైసిపి అభ్యర్థులను గెలిపించడానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో చదివిపురాళ్ల ఎంపీటీసీ సభ్యుడు సుబ్బారెడ్డి ప్రభావతమ్మ గ్రామ సర్పంచ్ చిన్ని సింగిల్ విండో చైర్మన్ మునీంద్ర రెడ్డి వైయస్సార్సీపీ నాయకుడు కృష్ణారెడ్డి మండల వైసీపీ కన్వీనర్ ఉత్తమ రెడ్డి వైఎస్ఆర్సిపి నాయకుడు జడ్పిటిసి రాజశేఖర్ రెడ్డి డిసిసి బ్యాంక్ డైరెక్టర్ సుబ్బారెడ్డి గ్రామ వైసిపి నాయకులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

# జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వస్తేనే సంక్షేమ పథకాలు



రాజంపేట.ఏప్రిల్. 23 (తరణం ప్రతినిధి)త్వరలో జరగబోవు సార్వత్రిక ఎన్నికలలో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వస్తేనే సంక్షేమ పథకాలు అమలు అవుతాయని వైయస్సార్సీపి జిల్లా ఉపాధ్యక్షులు జావిద్ ఆలీ అన్నారు. మంగళవారంరాజంపేట మండలం గుండ్లూరు గ్రామంలో చాపల వెంకటరమణ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు .ఈ సందర్భంగా మైనార్టీ నేతలు మాట్లాడుతూ సంక్షేమ పథకాలన్నీ అమలు కావాలంటే తిరిగి వైఎస్ జగన్మోహన్ రెడ్డినీ గెలిపించుకోవాలన్నారు. ఎంపీగా పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికి ,ఎమ్మెల్యేగా ఆకేపాటి అమర్నాథ్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వారు ఇంటింటి ప్రచారంలో ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ మైనార్టీ అధ్యక్షుడు మసూద్ అలీ ఖాన్, మైనారిటీ పెద్దలు హైదర్, ఖలీల్ ,అఖ్తర్, గౌస్, మహబూబ్ బాషా,మస్తాన్,రసూల్,దర్బార్,సద్దాం, సాయా పీర్, పాటూరు ఇలియాస్, మన్సూర్ తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ ఘట్టానికి జనం పోటెత్తారు..

## సబ్ కలెక్టర్ కార్యాలయానికి కార్యకర్తలతో భారీ ఎత్తున ర్యాలీ..

## గూడూరు అభ్యర్థి మేరీగా మురళీధర్, స్వచ్ఛఆంధ్ర సంస్థ కార్పొరేషన్ చైర్ పర్సన్ పొనక దేవసేనమ్మ, ఎమ్మెల్సీ బల్లి చక్రవర్తి



నెల్లూరు ఏప్రిల్ 23(తరణం బ్యూరో )వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ నామినేషన్ ఘట్టానికి జనం పోటెత్తారు..పుర వీధులు జనసంద్రంగా మారాయి...సత్రపువీధి నుండి మొదలైన ర్యాలీ...బజారువీధి,గాంధీబొమ్మ,బొడ్డు చౌక,సంగం థియేటర్ కూడలి మీదుగా ఆసుపత్రి రోడ్డు,పాతబస్టాండు,సబ్ కలెక్టర్ కార్యాలయం సమీపం వరకు కొనసాగింది.ఈ భారీ ర్యాలీలో అభ్యర్ది మురళీధర్ తో పాటు స్వచ్ఛఆంధ్ర సంస్థ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ,పేర్నాటి శ్యాంప్రసాద్ రెడ్డి,ఎల్లసిరి గోపాల్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.గూడూరు నియోజక వర్గ వైకాపా అభ్యర్థి మేరిగ మురళీధర్ నామినేషన్ పర్వం జన సమూహం నడుమ కొనసాగింది...ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని గూడూరు, కోట, చిల్లకూరు, వాకాడు, చిట్టమూరు మండలాలను భారీ సంఖ్యలో పార్టీ అభిమానులు,నాయకులు,కార్యకర్తలు తరలివచ్చారు.దీంతో ప్రధాన రహదారులు జనంతో కిక్కిరిసాయి..పట్టణంలోని హైస్కూల్ రోడ్డులో కొలువై ఉన్న శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవాలయంలో అభ్యర్ది మేరిగ మురళీధర్,స్వచ్ఛఆంధ్ర సంస్థ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ,నాయకులు ఎల్లసిరి గోపాల్ రెడ్డి,పరిశీలకులు ఎం.ఆర్.సి రెడ్డి,చేవూరు విజయమోహన్ రెడ్డి,జడ్పీటీసీ సభ్యురాలు యామిని,బోమిడి శ్రీనివాసులు, నాగులు,నరేంద్ర రెడ్డి,కోడూరు కల్పలత, గూడూరు శ్రీనివాసులు రెడ్డి,పేర్నాటి శ్యాంప్రసాద్ రెడ్డి,పట్టణ అధ్యక్షుడు బోమిడి శ్రీనివాసులు తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అక్కడ నుండి చైతన్య రథంతో ర్యాలీ మొదలైంది..నియోజక వర్గం నుండి అధిక సంఖ్యలో తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మధ్యగా ర్యాలీ కొనసాగింది.మార్గ మధ్యలో ఉన్న పెద్ద మసీదులో వారు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.బజారువీధి,గాంధీ బొమ్మ,బొడ్డు చౌక,సంగం థియేటర్,ఆసుపత్రి రోడ్డు,పాతబస్టాండు మీదుగా సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టారు.తప్పెట్లు,తీన్మార్ బ్యాండ్,కీలు గుర్రాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.అడుగడుగునా బాణా సంచా పేలుస్తూ కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు.డీజే పాటలకు యువతీ యువకులు ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ సందడి చేశారు.ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న నేపద్యంలో పలు కూడళ్ళ ప్రాంతాల్లో నాయకులు తాగునీటి వసతి కల్పించారు.గతంలో ఎన్నడూ లేని విధంగా వైకాపా నామినేషన్ ఘట్టం జరిగింది.ఈ కార్యక్రమంలో నాయకులు రేవంత్ చక్రవర్తి,సురేష్ రెడ్డి,మహేంద్ర రెడ్డి,కోదండ రామయ్య,సాయి,బాలిబోయిన రమేష్, షంషీర్, ఇమ్రాన్,హాషిమ్, పెంచల్ రెడ్డి, బుజ్జి,రుదీప్ రెడ్డి,నారాయణ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి ఫలితాల్లో ఎస్.వి.ఎల్ విద్యార్థుల ప్రభంజనం.

## కరస్పాండెంట్ రాటకొండ ప్రసాద్.





మదనపల్లె ఏప్రిల్ 23, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసిన పదో తరగతి 2024 పరీక్ష ఫలితాలలో మదనపల్లి పట్టణం, రెడ్డెప్ప నాయుడు కాలనీ నందు గల ఎస్.వి.ఎల్ హైస్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఈ సందర్భంగా మంగళవారం పాఠశాల కరస్పాండెంట్ రాటకొండ ప్రసాద్ మాట్లాడుతూ తమ పాఠశాల నుండి పరీక్షకు హాజరైన విద్యార్థులందరూ ఉత్తీర్ణత సాధించారన్నారు. మొత్తం 600 మార్కులకు గాను బి.హితేష్ 585, జె.యశస్విని 578, కె.పల్లవి సాయి 565, ఓ.లేఖ శ్రీ 564, కె.తస్మియా 561 మార్కులు సాధించి సత్తాచాటారని, తద్వారా మా పాఠశాల ప్రతిష్టను పెంచారన్నారు. అదేవిధంగా 16 మంది విద్యార్థులు 500 పైచిలుకు మార్కులు సాధించడం గర్వకారణమన్నారు. ఇంతటి ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు, ఇందుకు సహకరించిన ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. అంతేకాకుండా తమ పాఠశాల అభివృద్ధికి సహాయ, సహకారాలు అందిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు చెప్పారు. భవిష్యత్తులో మరింత ఉత్తమ ఫలితాల సాధనే లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేస్తామని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఒంటిమిట్ట రామాలయ విశిష్టత



కడప ఏప్రిల్ 24 (తరణం విలేకరి)ఉత్తరపదానికి ఎత్తైన భూప్రదేశాన్ని సూచించే జనావాసం అన్న అర్థం ద్యోతకమౌతోంది. ఒక మిట్ట పైన రామాలయం నిర్మించబడింది. అందుకని ఒంటిమిట్ట అని ఈ రామాలయానికి, గ్రామానికి పేరు వచ్చింది. ఒంటడు, మిట్టడు అనే ఇద్దరు దొంగలు ఇక్కడ రాముణ్ణి కొలిచి తమ వృత్తిని మానుకుని నిజాయితీగా బ్రతికారని, వారి పేరు మీదుగానే ఒంటిమిట్ట అని పేరు వచ్చిందని ఇంకొక కథనం కూడా ఉంది. మిట్టను సంస్కృతంలో శైలమంటారు. ఆంధ్ర మహాభాగవతాన్ని రచించిన పోతన తాను ఏకశైలపురి వాసినని చెప్పుకున్నాడు. అంతే గాక తన భాగవతాన్ని ఈ కోదండ రామునికి అంకితం గావించాడు. దాన్ని బట్టి, భాగవతంలో ఈ ప్రాంతానికి చెందిన వాడుక మాటలు కొన్ని ఉండడాన్ని బట్టి ఆయన కొంతకాలం ఇక్కడ నివసించాడని భావిస్తున్నారు. ఈ ఆలయంలో సీతారామలక్ష్మణులు ఒకే రాతిలో చిత్రించబడ్డారు. కాబట్టి ఏకశిలానగరమనీ పేరు వచ్చింది. హనుమంతుడు లేని రామాలయం భారతదేశంలో ఇదొక్కటే. ఈ గ్రామాన్ని గురించి తొలి తెలుగు యాత్రాచరిత్రయైన కాశీయాత్ర చరిత్రలో ప్రస్తావనలున్నాయి. ఆ గ్రంథకర్త ఏనుగుల వీరాస్వామయ్య కాశీయాత్రలో భాగంగా మజిలీలైన అత్తిరాల నుంచి భాకరాపేట వెళ్ళే మార్గమధ్యలో ఒంటిమిట్టను దాటి వెళ్ళారు. దీనివల్ల 1830 నాడు గ్రామ స్థితిగతులు తెలియవస్తున్నవి. అప్పటికి గ్రామంలో నాల్గుపక్కల కొండలే కలిగిన భారీ చెరువున్నది. చెరువు కట్టమీద ఉన్న బాటపైనే వారి ప్రయాణం సాగింది. ఆ ఒంటిమిట్టలో చూడచక్కనైన గుళ్ళు ఉన్నాయన్నారు. గ్రామంలో ఓ ముసాఫరుఖానా యాత్రికుల నిలయం ఉండేదని, అప్పటికే అది బస్తీ గ్రామమని పేర్కొన్నారు.రామ లక్ష్మణులు చిన్నపిల్లలుగా ఉన్నప్పుడు, విశ్వామిత్రుడు వారిని తమ యాగరక్షణకు తీసుకున్నాడని తెలిసిందే. కానీ సీతారామ కల్యాణం జరిగాక కూడా, అలాంటి సందర్భమే ఒకటి ఏర్పడింది. అప్పుడు మృకండు మహర్షి, శృంగి మహర్షి రాముని ప్రార్థించడంతో దుష్టశిక్షణ కోసం, ఆ స్వామి సీతా లక్ష్మణ సమేతుడై అంబుల పొది, పిడిబాకు, కోదండం, పట్టుకుని ఈ ప్రాంతానికి వచ్చి యాగ రక్షణ చేశాడని పురాణం చెబుతుంది. అందుకు ప్రతిగా ఆ మహర్షులు సీతారామ లక్ష్మణుల విగ్రహాలను ఏకశిలగా చెక్కించారనీ, తరువాత జాంబవంతుడు ఈ విగ్రహాలను ప్రాణప్రతిష్ఠ చేశారనీ ఇక్కడ ప్రజల విశ్వాసం. మలకాటి పల్లె ఒంటిమిట్టకు సుమారు 3 కి.మీ దూరంలో ఉంది. ఈ గ్రామంలో పొలేరమ్మ, యల్లమ్మ, అంకాలమ్మ, వీర గంగమ్మల గ్రామదేవతల దేవాలయాలు ఉన్నాయి, శ్రీ రామాలయం, శ్రీ రాముని దూత హనుమంతుడి దేవాలయాలు ఉన్నాయి. ఒంటిమిట్టలో ప్రతి సంవత్సరం చైత్ర శుద్ధ నవమి నుండి బహుళ విదియ దాకా బ్రహ్మోత్సవాలు జరుగుతాయి. చతుర్దశి నాడు కళ్యాణం, పౌర్ణమి నాడు రథోత్సవం ఉంటాయి. నవమి నాడు పోతన జయంతి నిర్వహిస్తారు.ఏకశిలానగరానికి పడమరవైపున, ఒక కి.మీ.దూరంలో ఉన్న ఈ ఆశ్రమం, పూర్వం మృకుందమహర్షి చే నిర్మితమైనదని పురాణాల ఉవాచ. ఆయన ఈ ఆశ్రమంలో కొలువైన ముక్కంటిని నిత్యం ఆరాధించేవారని పూర్వీకుల కథనం. అందువలన ఈ గ్రామానికి ఆ పేరు వచ్చింది. ఈ ఆలయానికి సమీపములోని ఉన్న ఒక వంక వాగు, దక్షిణం నుండి ఉత్తరంవైపు ప్రవహించుచూ ఉండటంతో, ఇందులోని జలధారను భక్తులు పవిత్రమైనదిగా భావించుచున్నారు. చుట్టూ అటవీ ప్రాంతం కావడంతో ఫలాలు, ఔషధ మొక్కలూ అధికంగా అందుబాటులో ఉండేవి. యయాగాదులు, తపస్సుల నిర్వహణకు అనుకూలంగా ఉండటంతో, మునులు, మహర్షులు ఈ ప్రాంతంలో నివాసాలు ఏర్పాటు చేసుకునేవారు. మృకుందాశ్రమానికీ, ఈ ముకుందాపురానికీ జైనమతంతో సంబంధం ఉన్నట్లు ఆనవాళ్ళు ఉన్నాయని చరిత్ర పరిశోధకులు శ్రీ కట్టా నరసింహులు తెలియజేసినారు. స్కంద పురాణంలో ఈ ఆశ్రమ ప్రస్తావన ఉన్నట్లు గూడా ఆయన వివరించారు. ఇక్కడ పరమేశ్వరుని లింగం, వినాయకుడు, సుబ్రహ్మణ్యస్వామి, భ్రమరాంబ, నందీశ్వరుడు, భృంగీశ్వరుడు, కాలభైరవుల విగ్రహాలు కొలువై ఉన్నాయి.

# బొమ్మరిల్లు చిన్నారులకు బట్టలు పుస్తకాలు పంపిణీ

## దాతృత్వం చూపిన పేలప్రోలు ట్రస్ట్



ఒంగోలు ఏప్రిల్ 23 (తరణం బ్యూరో) పేలప్రోలు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎన్ఆర్ఐ పేలప్రోలు విద్యాసాగర్ దాతృత్వంలో సుమారు 60 వేల రూపాయల విలువైన బట్టలు,పుస్తకాలు, పెన్నులు ఒంగోలు హౌసింగ్ బోర్డ్ కాలనీ లోని బొమ్మరిల్లు అనాథ ఆశ్రమంలో చిన్నారులకు ట్రస్ట్ చైర్మన్ పేలప్రోలు రామకృష్ణ పరమహంస ( బిర్లా) సతీమణి ప్రమీల చేతుల మీదుగా అందజేశారు. ట్రస్ట్ నిర్వాకులు మంచినేని మాధవి - మంచినేని శ్రీనివాసరావులు మాట్లాడుతూ పేలప్రోలు విద్యాసాగర్ ఒంగోలు వచ్చిన సందర్భంగా బొమ్మరిల్లు ని సందర్శించడం జరిగిందని, రానున్న విద్యా సంవత్సరం ప్రారంభంలో విద్యార్థినీ విద్యార్థులకు యూనిఫామ్, కొత్త బట్టలు, పుస్తకాలు పెన్నులు అడగడం జరిగిందని, వారు పెద్దమనిసు చేసుకొని ఈ సాయం చేశారని తెలిపారు. పేలప్రోలు చారిటబుల్ ట్రస్ట్ తరపున మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత ఆయుర్వేద ఆసుపత్రిని నడపడం జరుగుతుందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో బొమ్మరిల్లుకు ఎటువంటి సహాయ సహకారాలు అందజేయడానికి పేలప్రోలు చారిటబుల్ ట్రస్ట్ సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు, వారి సతిమణి రాజేశ్వరి, కొమ్మి రమణయ్య, వారి సతీమణి రాజేశ్వరి, బొమ్మరిల్లు నిర్వాహకురాలు రాజ్యలక్ష్మి, ఖాసిం తదితరులు పాల్గొన్నారు.

# న్యాయ విజ్ఞాన సదస్సు

### కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జి -ఎస్. బాబా ఫక్రుద్దీన్



కడప, ఏప్రిల్ 23 (తరణం ప్రతినిధి )1).పురుషుల కేంద్రకారాగారం విజిట్ మరియు న్యాయ విజ్ఞాన సదస్సుకడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జి -ఎస్. బాబా ఫక్రుద్దీన్ కడప నగరం లో ఉన్న పురుషుల కేంద్రకారాగారమును విజిట్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉచిత న్యాయ సహాయము, న్యాయ సహాయము రక్షణ సలహా వ్యవస్థ ను, పారా లీగల్ వాలంటరీలు, లీగల్ ఎయిడ్ క్లినిక్స్ విధి విధానాలు తెలియజేశారు. ఏవైనా సమస్యలుంటే జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కడప వారిని సంప్రదించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపర్డెంట్ జవహర్ బాబు మరియు ఖైదీలు పాల్గొన్నారు. 2).లీగల్ ఎయిడ్ క్లినిక్ విజిట్కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జి -ఎస్. బాబా ఫక్రుద్దీన్ కడప నగరం పురుషుల కేంద్రకారాగారములో వున్న లీగల్ ఎయిడ్ క్లినిక్ ను విజిట్ చేశారు. లీగల్ ఎయిడ్ క్లినిక్ లో ఉన్న పారా లీగల్ వాలంటరీలతో మాట్లాడుతూ ఖైదీల సమస్యలు ఏవైనా ఉంటే అర్జీల రూపంలో తీసుకొని లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టం ద్వారా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థకు తెలియజేస్తారు. కావున ఖైదీలు లీగల్ ఎయిడ్ క్లినిక్ ను సద్వినియోగం చేసుకోవాలి అని అన్నారు. లీగల్ ఎయిడ్ క్లినిక్ విధివిధానాలను, పారా లీగల్ వాలంటరీ విధివిధానాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపర్డెంట్ జవహర్ బాబు, రమేష్ మరియు పారా లీగల్ వాలంటరీలు పాల్గొన్నారు. 3).మహిళా కారాగారం విజిట్ మరియు న్యాయ విజ్ఞాన సదస్సుకడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం




సీనియర్ సివిల్ జడ్జి -ఎస్. బాబా ఫక్రుద్దీన్ కడప నగరం లో ఉన్న మహిళా కారాగారంను విజిట్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి, ఉచిత న్యాయ సహాయము, న్యాయ సహాయము రక్షణ సలహా వ్యవస్థ ను, పారా లీగల్ వాలంటరీలు, లీగల్ ఎయిడ్ క్లినిక్స్ విధి విధానాలు తెలియజేశారు. అనంతరం ఖైదీల భోజనాలను పరిశీలించారు, ఏవైనా సమస్యలుంటే జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కడప వారిని సంప్రదించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్నెంట్ కృష్ణవేణి, డిప్యూటీ జైలర్, మహిళా పారా లీగల్ వాలంటరీలు, మహిళ ఖైదీలు పాల్గొన్నారు.




## నామినేషన్ దాఖలు చేసిన టీడీపీ అభ్యర్థి పుత్తా కృష్ణచైతన్యరెడ్డి



కమలాపురం, ఏప్రిల్ 23 (తరణం విలేఖరి)కమలాపురం ఎమ్మార్వో కార్యాల యంలో ఆర్.ఓ గణేష్ కుమార్ కు ఒక సెట్ నామినేషన్ పత్రాలను దాఖలు చేసిన అసెంబ్లీ టిడిపి అభ్యర్థి పుత్తా కృష్ణచైతన్యరెడ్డి అలాగే తన తండ్రి పుత్తా నరసింహారెడ్డికమలాపురం ఎమ్మార్వో కార్యాల యంలో ఆర్.ఓ.గణేష్ కుమార్ కు ఒక సెట్ నామినేషన్ పత్రాలను దాఖలు చేసిన రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి.

## నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### యల్లటూరు శ్రీనివాస రాజు



రాజంపేట. ఏప్రిల్. 23 (తరణం ప్రతినిధి)ఎన్డీఏ కూటమి రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి బుధవారం ఉదయం 11గం.లకు రాయచోటి లోని అన్నమయ్య జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నామినేషన్ దాఖలు చేయుచున్నారని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జనసేన పార్టీ రాజంపేట పార్లమెంట్ సమన్వయకర్త యల్లటూరు శ్రీనివాసరాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఈ కార్యక్రమానికి రాజంపేట పార్లమెంట్ పరిధిలోని బీజేపీ, తెలుగు దేశం, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.నామినేషన్ అనంతరం రాయచోటి లోని ఎస్ ఎన్ కాలనీ నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు జరుగు ర్యాలీ లో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని విన్నవించారు.

# అధైర్య పడవద్దు మీ సమస్యలను పరిష్కరిస్తా

### టిడిపి నాయకులు పోలి సుబ్బారెడ్డి

రాజంపేట.ఏప్రిల్. 23 (తరుణం ప్రతినిధి) మీరు అధైర్య పడవద్దు మీకు ఎటువంటి సమస్యలు ఉన్న పరిష్కరించేందుకు నేను మీకు అండగా ఉంటానని రాజంపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు పోలీ సుబ్బారెడ్డి అన్నారు.మంగళవారం నందలూరు మండలం చింతకాయ పల్లి, మదన మోహనపురం, కోనాపురం, కొమ్మూరు గ్రామాల సర్పంచి యానాది , మాజీ సర్పంచ్ చిన్నబ్బి తో పాటు పై గ్రామాల్లో నివసిస్తున్నటువంటి బత్యాల వర్గీయులు అయినటువంటి పలువురు మంగళవారం తెలుగుదేశం పార్టీ నాయకులు పోలి సుబ్బారెడ్డిని కలిసి మద్దతు ప్రకటించారు. బత్యాలకు టికెట్ రాని సందర్భంగా మేమంతా మీకు మద్దతు తెలుపుతున్నామని, మా సమస్యలను మీరే పరిష్కరించాలని సుబ్బారెడ్డికి తెలిపారు. స్పందించిన పోలీసుబ్బారెడ్డి మాట్లాడుతూ తప్పకుండా ముంపు వాసుల సమస్యలను పరిష్కరించడంతోపాటు గ్రామాల్లో ఎటువంటి సమస్య వచ్చిన పరిష్కరించేందుకు అన్నివేళ ముందు ఉంటానని హామీ ఇచ్చారు. దీంతో పోలీసుబ్బారెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో రాజంపేట టిడిపి నాయకులు పసుపులేటి సుధాకర్, నందలూరు గ్రామాల ప్రజలు సుబ్రహ్మణ్యం



,శివయ్య,సాంబశివ నాయుడు, పెంచలయ్య, పుల్లయ్య ,ఉపసర్పంచ్ కే రమణయ్య లతో పాటు పలువురు ముంపు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## చంద్రబాబును ముఖ్యమంత్రి చేయండి

### సంక్షేమ పథకాలను అందుకోండి
### ఎన్డీయే ఎమ్మెల్యే అభ్యర్థి ఆర్.మాధవిరెడ్డి



కడప ఏప్రిల్ 23 (తరణం విలేఖరి )వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో టీడీ పీని గెలిపించి చంద్రబాబును ముఖ్యమంత్రి చేసి సంక్షేమ పథకాలను అందుకోవాలని ఎన్డీయే కూటమి కడవ అసెంబ్లీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆర్. మాధవిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని 34వ డివిజన్లోని ఖలీల్ నగర్ లో బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మాదవిరెడ్డి పాల్గొని ఇంటింటికి వెళ్లి టీడీపీ అధికారంలోకి వస్తే చేపట్టే సంక్షేమ పథకాలతో కూడిన కరపత్రాలు వంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రేషన్ కార్డు ఉన్న ప్రతి మహిళకు మూడు ఉచిత సిలిండర్లు ఇస్తారని తెలిపారు. యువతకు నిరుద్యోగ భృతి కింద నెలకు రూ.3వేలు అందిస్తారని తెలిపారు. 50 ఏళ్లు దాటిన బీసీలకు రూ.4వేలు పింఛన్, వృద్ధులకు ఒకటవతేదీనే నెలకు రూ.4వేలు, రైతులకు పెట్టుబడి సాయం కింద ఏడాది రూ.20వేలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నగర టిడిపి అధ్యక్షుడు సిరుకొండారెడ్డి, నగర్ మహిళా అధ్యక్షురాలు సునీత, నగర కార్యదర్శి పార్వతి, ఒకటో డివిజన్ ఇన్చార్జి అంజి, జావీద్ పాల్గొన్నారు.

# పార్లమెంట్ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు

రాజంపేట.ఏప్రిల్. 23 (తరణం ప్రతినిధి) రాజంపేట పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి అన్నమయ్య జిల్లా,జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు ఉదయం 11 కి నామినేషన్ దాఖలు చేయనున్నారని,ఈ కార్యక్రమానికి రాజంపేట పార్లమెంట్ పరిధిలోని తెలుగుదేశం,జనసేన,భారతీయ జనతా పార్టీల ముఖ్య నాయకులు,కార్యకర్తలు అభిమానులు పాల్గొని విజయవంతం చేయవలసినదిగా పిలుపునిచ్చారు.నామినేషన్ అనంతరం ఉదయం 11.30 కీ రాయచోటి పట్టణంలోని ఎస్.ఎన్ కాలనీ నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు జరుగు ర్యాలీలో అందరూ పాల్గొనీ విజయవంతం చేయాలనిచమర్తి జగన్ మోహన్ రాజు పిలుపునిచ్చారు.



OWNED, PRINTED AND PUBLISHED BY KANAGUDURU NAGINI, PRINTED AT MARUTHI WEB PRINTERS, DOOR NO. 31/41 DEVUNI KADAPA, PATHAKADAPA, PATHAKADAPA VIL - LAGE, CUDDAPAH MANDAL, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT 31/41 BRAHMIN STREET, DEVUNI KADAPA, PATHA KADAPA, YSR/KADAPA-516002, DISTRICT KADAPA, ANDHRA PRADESH. EDITOR : N. ANJANEYA REDDY. RNI NO: APTEL/2016/69526, Cell : 7013748049 Email: tharanamkvsm@gmail.com.